21/5/56

Reg H 45 Estd 1925
GOLKONDA PATRIKA
HYDERABAD. Dt.

సంపుటి 9 : సంచిక 136
పేజీలు 4 : వెల 0-1-0
హైద్రాబాద్ సోమవారం
21-5-1956

తెలంగాణా కాలయ దిన పత్రిక

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం. ఏ:

100370

అడ్రసు మార్పు
మా ఖాతాదారులకు మరియు అభిమానులకు తెలియచేయునదేమనగా మా బట్టల దుకాణము ఇది వరలో వున్న మెయిన్ రోడ్డు (బజారులోనే) మెసర్స్ జయప్రకాష్ మెడికల్ స్టోర్సు పక్కకు మార్చనైనది.
పాల వెంకటనర్సయ్య, బట్టల వర్తకులు,
మెయిన్ రోడ్, వరంగల్.

సర్వాధికారాలూగల గ్రామపంచాయతీ రాజ్యమే శ్రేయస్కరం

రైల్వేఫైర్మన నమ్మె

సామరస్యసాధనకై బొంబాయి కార్మిక నాయకుని యత్నం

హైద్రాబాదు, మే 20

నేడు ఏడవరోజుకూడా రైల్వే నమ్మె ఏమీనడలలేదు- పరిస్థితి యథాప్రకారంగానేఉంది. రైళ్ళు నిన్నటిమాదిరిగానే నడుస్తున్నాయి- నేడుపూర్తాలోకూడా కొందరు ఫైర్మన్లు నమ్మెచేసినట్లు రైల్వేప్రకటన పేర్కొంది, కాని దీనివల్లఏమీ రైళ్ళరాకపోకలు దెబ్బతినలేదు.

ఢిల్లీకి త్రూబోగీ ఎక్స్‌ప్రెస్‌లో రద్దుచేయబడింది మద్రాసుకుపోయ బడే త్రూబోగీ వాడీ, రాయచూర్ల మీదుగా నడుపబడుతున్నది-

నిజామాబాద్‌లోకూడాకొందరు ఫైర్మన్లు, వర్కర్లు సానుభూతినమ్మె ప్రారంభించారని ఎ- ఎన్- ఎస్- విలేఖరివార్తనున్నాడు- బెల్లంపల్లిలో రైళ్ళను అటకాయించేనిమిత్తంకొందరుస్త్రీలు పట్టాలకు అడ్డంగాపడుతున్న పరిస్థితిలో పోలీసులు జోక్యం కల్పించుకోవలసివచ్చిందట.

రైల్వే అధికారులు అత్యవసర సర్వీసులు దెబ్బతినకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

ఫైర్మన్లనమ్మె కారణంగారైల్వే అధికార్లు, కార్మికులమధ్య ఏర్పడిన తగాయిదాలు సామరస్య సాధనకై బొంబాయి నేషనల్ రైల్వేమజ్దూరు యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ- పి- ఆర్- సింగ్ రేపు ఇటలీకి విమానంలో వస్తారని తెలుస్తున్నది. ఈసంబంధంలో శ్రీసింగ్ అదివరకే సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజరును కలుసుకొనినం భాషించారు- యు- పి- ఐ- విలేఖరి ఇలాతెలియ జేస్తున్నాడు:

సంప్రదింపుల సంఘ సభ్యులు ఇద్దరు శ్రీమోసెస్, శ్రీవెంకట స్వామి ప్రస్తుతం పోలీసునిర్బంధంలో వున్నందున సమ్మెదార్ల సంప్రదింపుసంఘం నిన్న సికింద్రాబాదు రాలేకపోయిందని, రైల్వే కార్మికయూనియన్, కాజీపేటశాఖ ఉపాధ్యక్షుడు శ్రీ రాజెన్‌బాబు నేడు యు- పి- ఐ- విలేఖరితో అన్నారు. వీరు విడుదలయినట్లయితే తగాయిదా పరిష్కారానికి దోహదం జరిగేదని శ్రీరాజెన్‌బాబుఅన్నారు.

పరిష్కారసాధనకై వరంగలుజిల్లా కాంగ్రెస్‌సమితి అధ్యక్షుడు శ్రీ టి- హయగ్రీవాచారి, హోం మంత్రి శ్రీ బిందూను కలుసుకున్న అనంతరం యూనియన్ నాయకులు శ్రీ బి- మల్లిఖార్జునరావు, శ్రీ రాజెన్‌బాబుగార్లను కలుసుకున్నారు-ఇంతవరకు ఆయన ఆశయం సఫలం కాలేదు-

అరెస్టుచేయబడిన 51 మందినమ్మెదార్లలో 26 మందిని ఇప్పటివరకు విడుదలచేశారు-

పి. ఎస్.పి. నుండి అధ్యక్షునితో సహా 8 గురి బహిష్కరణ

తాత్కాలికాధ్యక్షుడుగా శ్రీ కె. వి నరసింగరావు ఎన్నిక: సివిక్ ఎన్నికల విధాన రభస

రాష్ట్ర ప్రజాసోషలిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ రామ్మూర్తి నాయుడు మరి 7 గురిని రాష్ట్ర కార్యవర్గం పార్టీనుండి ఏడాది పాటు బహిష్కరించింది. నగర కార్పొరేషన్ ఎన్నికల సందర్భంగా వీరు కమ్యూనిస్టులతో పొత్తు కలవడానికి నిర్ణయించుకోడమే యీ చర్యకు కారణం.

హయిదరాబాదు, మే 20

మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో పోటీచేయడానికి, కమ్యూనిస్టులతో చేతులుకలుపడానికి పూనుకొన్నందునహైద్రాబాద్ పి-ఎస్-పి అధ్యక్షుడు రామ్మూర్తి నాయుడు, హైద్రాబాద్ నగర పి-ఎస్-పి-కార్యదర్శి కె-వి- పండరినాథ్, నగర కార్యవర్గసభ్యులులక్ష్మణ్‌రావు కర్చలకర్, ఎల్-ఆర్- నాయుడు, బసదేవ్‌సింగ్, గణేశ్ రావు, కాశీరాం, బాపురెడ్డిగార్లనుఏడాదిపాటు పి-ఎస్-పి- సభ్యత్వంనుండి బహిష్కరిస్తూ స్టేట్ పి-ఎస్-పి- కార్యవర్గం తీర్మానించింది.

నిన్న శ్రీ కె. సోమయాజులు అధ్యక్షతన రాష్ట్ర పి-ఎస్-పి- కార్యవర్గం ఎం-ఎల్-ఏ- క్వార్టర్సులో సమావేశమైనప్పుడు పి-ఎస్-పి- జాతీయ కార్యవర్గం సంయుక్త కార్యదర్శి ఫరీద్ అన్సారీ కూడా హాజరయ్యాడు. ఆలిండియా పి-ఎస్-పి- విధానానికి వ్యతిరేకంగా స్థానిక నాయకులు కమ్యూనిస్టులతో చేతులు కలపడాన్ని నిరసిస్తూ కొన్నాళ్ళక్రితం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు 8 మంది కలిసి తీర్మానించి ఉన్నారు.

నిన్న జరిగిన సమావేశంలో కార్యవర్గం అంతకుమునుపు మేరకు 8 మంది, 17 వరకు శ్రీరామ్మూర్తి నాయుడు అధ్యక్షతన జరిగిన చర్చలలో తీసుకోబడిన నిర్ణయాన్నిగూర్చి తీవ్రంగా చర్చించి ఏ పరిస్థితిలోను కమ్యూనిస్టులతో చేతులు కలిపేదిలేదని తేల్చింది కమ్యూనిస్టులతో కలియకను కోరేవారు పార్టీ క్రమశిక్షణను భంగపరిచిన వారేనని నిర్ణయిస్తూ కార్యవర్గం వారిని ఏడాదిపాటు బహిష్కరిస్తూ తీర్మానించింది.

తర్వాత రాష్ట్ర పి- ఎస్- పి- తాత్కాలికాధ్యక్షుడుగా శ్రీ కె-వి-నరసింగరావును కార్యవర్గం ఎన్నుకొంది.

నగర సివిక్ ఎన్నికల నిర్వహణకుగాను శ్రీరాంరెడ్డి(ఎం.ఎల్.ఏ.) కన్వీనర్‌గానూ అజాంఖాన్, జలాలుద్దీన్, వి. కె. కాత్రా, ఎం. బుచ్చయ్య (ఎం. ఎల్. ఏ.) లతో ఒక ఉపసంఘం ఏర్పాటు చేయబడింది -బహిష్కరించబడిన సభ్యులు మినహా మిగిలిన నగర కార్యవర్గసభ్యుల సమావేశాన్ని ఏర్పాటుచేసి, కార్యవర్గాన్ని పునర్నిర్మించియీ ఉపసంఘానికితోడ్పడవలసిందిగా రాష్ట్ర కార్యవర్గము నగర పి. ఎస్. పి-సంయుక్త కార్యదర్శి కె. వసంతరావును కోరింది.

(ఎ-ఎస్-ఎస్)

పశ్చిమ పాకిస్థాన్ స్పీకర్

రిపబ్లికన్‌పార్టీ అభ్యర్థి చౌదరి ఫజలిల్లాహి ఎన్నిక

లాహోర్, మే 20

పశ్చిమ పాకిస్థాన్ తాత్కాలిక శాసనసభాస్పీకరుగారిపబ్లికన్ పార్టీ అభ్యర్థి చౌదరి ఫజలిల్లాహి యీనాడే ఎన్నికైనట్లు కాబోవార్త. ఈఎన్నిక సందర్భంలో ఛయిర్మన్ కాస్టింగ్ ఓటు వినియోగించాడు.

ఈ ఎన్నికలలో నాలుగు ఓట్లు రద్దుపరచబడ్డాయి-ఒకరు తటస్థంగా ఉన్నారు.

ఇరువురు ముస్లింలీగ్ పార్టీ సభ్యులు తిరిగి ఓట్లు చేయడానికి అధ్యక్షుడు అంగీకరించినందున ఫలితాలు వెల్లడయ్యేముందుగా ముస్లింలీగ్ పార్టీ సభ్యులు వాకౌటు జరిపారు-

స్పీకర్‌గా ఎన్నికైనచౌదరిఫజలిల్లాహిని పశ్చిమ పాకిస్థాన్ ముఖ్యమంత్రి డా॥ ఖాన్‌సాహెబ్, యునైటెడ్ ఫ్రంటు నాయకుడు జి. ఎం. సయ్యద్, మైనారిటీ ప్రతినిధి మధుసూదన్ తదితరులు అభినందించారు.

బి. ఏ., బి. యస్. సి. బి. కామ్., ఫలితాలు

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఈ సంవత్సరం మార్చి, ఏప్రిల్ మాసాల్లో జరిగిన బి. ఏ., బి. యస్. సి., బి. కామ్., బి. కెమ్. టెక్., ప్రాంతీయ భాషా ఫలితాలతో పాటు క్లాసికల్ భాషల ఫలితాలు ఈనెల 22 వ తేదీన వెలువడును.

ఎమ్. ఏ. (ఇంగ్లీషు) మరియు ఎమ్. ఏ. (ఆర్థిక) పరీక్షా ఫలితాల తేదీలు క్రమముగా 28, 29 మే నాటి తేదీల పత్రికలలో ప్రచురింపబడును.

కాంబోడియా మాజీ ప్రధాని

కొత్తఢిల్లీ, మే 19

మాజీ కాంబోడియా పాలకుడు శ్రీనౌరోదమ్ సిహనాక్ పర్యటనకు రానున్నారు. ఆయన ఈనెల 21వ తేదీ మే 21వ ఉదయం 11 గంటలకు వస్తారు.

మద్రాసులో వినోబాజీ అభిభాషణ

తమిళ కేరళ రాష్ట్రాల లీనీకరణ జరుగ వచ్చునని సూచన

మద్రాసు, మే 20

జాతీయ శ్రేయస్సుకోసంపనిచేయడానికై ఒకసమాధానానికి వచ్చిదేశంలోని రాజకీయపక్షాలన్నీఒకేకార్యక్రమాన్ని కొనసాగించవలసిందిగా ఆచార్యవినోబాభావే యిక్కడ విలేఖరుల గోష్ఠిలోమాట్లాడుతూ తెలిపారు. అన్నిఅధికారాలూగల గ్రామపంచాయతీ రాజ్యమే దేశసౌభాగ్యానికి నాందికాగలదని ఆయనఅన్నారు. రాష్ట్రశాసనసభలకు, పార్లమెంటుకు కూడా గ్రామపంచాయతులద్వారానే ఎన్నికలు జరగాలని ఆయన సూచించారు.

నేడు ఆచార్య వినోబాభావే యిక్కడ విలేఖరుల గోష్ఠిలో ప్రసంగిస్తూ గ్రామ పంచాయతీ రాజ్యాన్ని ప్రస్తావించారు. ప్రతి గ్రామంలోను 21 సంవత్సరాల పైబడిన వయోజనులకి సభ్యత్వంగల పంచాయతీ ఏర్పాటు కావాలని ఈసభ్యులంతా ఒక కార్యవర్గాన్ని ఎన్నుకోవాలని ఈ కార్యవర్గమే గ్రామ వ్యవహారాలన్నీ-న్యాయవిచారణతో సహా-నిర్వర్తించాలని ఆచార్యభావే సూచించారు. రాష్ట్రశాసనసభలకు, కేంద్రపార్లమెంటుకు కూడా యీ గ్రామపంచాయతులద్వారానే ఎన్నికలు జరుగాలిగాని నేరుగా జరుగరాదని ఆచార్యభావే అభిప్రాయపడ్డారు.

కేంద్రప్రభుత్వం రక్షణ, విదేశాంక వ్యవహారాలు తదితర విషయాలపై మాత్రమే అజ్ఞాయితీ అధికారం కలిగి ఉండాలని ఆచార్య వినోబాభావే తెలియజేశారు.

భూమి కమతాలపై సీలింగ్‌ను గురించి ప్రస్తావించి ఆచార్యభావే మున్ముందు దేశంలో భూములేని వారందరికీ భూములు లభించిన తర్వాత సీలింగ్ విషయం ఆలోచించవచ్చునన్నారు. పరిమితమైన భూమినిలేనివారితో కాటు పంచుకోవాలన్న విషయం పూర్తిగా గుర్తించినవాడు తన భూదానోద్యమ లక్ష్యం నెరవేరినట్లనీ లా పంచుకోని తత్వం ఉంటే ఆ దేశం నశిస్తుందనీ భావే పేర్కొన్నారు.

ఆదాయాలపై సీలింగ్‌నుగురించిన ప్రశ్నకాయన జవాబిస్తూ వ్యక్తి ఆదాయాన్ని మూడువేల నుండి 2 వేలకు తగ్గించినంతమాత్రాన లాభం ఉండదనీ, రోజుకు 8 గంటలు పని చేస్తే 2 వేలు దొరుకుతున్నవ్యక్తి మరో రెండు గంటలు భూమిమీద (వ్యవసాయం) పనిచేయాలనీ, లేకుంటే దానికి తగినట్లు జీతంలో కోత ఉండాలనీ భావే సూచన చేశారు.

తర్వాత ఆచార్యభావే దక్షిణ ప్రదేశ్‌కు బదులు తమిళనాడు, కేరళలను లీనీకరించడాన్ని అభిమానించారుతమిళానికిమళయాళానికిచాలా దగ్గర సంబంధం ఉంటుందనీ, మళయాళంలో సంస్కృతం పాలు ఎక్కువ ఉందనీ ఆయన అన్నారు. భాషా రాష్ట్రాలనుకొండజాతుల కోర్కెగా చిత్రించిన రాజాజీ భావంతో తానేకీభవించనంటూ ఆయన భారతదేశం సమైక్యంగానే ఉండాలి కానపరిపాలన ప్రాంతీయ భాషలలో జరగాలి ఇది ధార్మిక వాంఛయే అన్నారు. ప్రభుత్వాంగీకారానికి ముందే ప్రజలు తమిళ మళయాళ సంస్కృతుల సమైక్యతకు పాటుపడవలసిందిగా ఆయన కోరారు.

మద్రాసులో ఉన్నమూడు దినాలలో వినోబాజీకి రు. 2803/7 ల సంపత్తిదానం లభించింది.

(యు. పి. ఐ)

సిర్పూరు కార్మిక నాయకుల విడుదల

హైద్రాబాద్, మే 20

కొంత కాలంక్రితం, ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టంక్రింద అరెస్టుచేయబడిన సిర్పూరు కాగజ్‌నగర్ కార్మిక నాయకులు శ్రీయుతులు ఆర్- కాలు, మహీబ్ బేగ్, లాలా రామ్‌జీ, పెరుమాళ్ళు, బానయ్య గారలను నిన్న ప్రభుత్వం విడుదల చేసింది- సీతాపతి, సోమేశ్వర్ గారలు ఇంకా జైలులోనేవున్నారు.

సిర్పూరులో కార్మికుల ఆందోళన కారణంగా ఏర్పడిన పరిస్థితి దృష్ట్యా వీరిని ప్రభుత్వం అరెస్టు చేసింది.

పాకిస్థాన్‌లో ప్రజాస్వామ్య వ్యతిరేక వ్యవస్థ

కమ్యూనిస్టుపార్టీ మాజీ కార్యదర్శి విమర్శ

హైద్రాబాద్, మే 20

"భారతదేశంలో ప్రజాతంత్ర వ్యవస్థ నాకు చాలా నచ్చింది. పాకిస్థాన్‌లోని మత తత్వభూయిష్ఠమైన వాతావరణం నాకు సరిపడలేదు" అని పాకిస్థాన్ కమ్యూనిస్టుపార్టీ మాజీ కార్యదర్శి శ్రీ సజ్జాద్ జహీర్ "ఆసోసియేటెడ్ న్యూస్ సర్వీసు" విలేఖరితో మాట్లాడుతూ అన్నారు.

అఖిలభారత ఉర్దూమహాసభనందర్భంలో శ్రీ జహీర్ ప్రస్తుత మహబూబ్‌నగరు జిల్లాలో వున్నారు.

తాను పాకిస్థాన్ వదిలి ఎనిమిది మాసాలైనదనీ, ఇక భారతదేశములోనే వుండ నిశ్చయించుకున్నాననీ శ్రీ జహీర్ అన్నారు- తన భారతీయ పౌరసత్వాన్ని ఎన్నడూ కోల్పోలేదని భారత ప్రభుత్వ దేశీయవ్యవహారాలమంత్రాంగానికి దరఖాస్తు పెట్టుకున్నాననీ, ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ, దేశీయాంగ మంత్రి శ్రీ పంత్ తనపట్ల సానుభూతి కలిగివున్నారనీ శ్రీ జహీర్ అన్నారు.

తను ఇప్పటికీ కమ్యూనిస్టే అయినా రాజకీయరంగంలో పని చేయడంలేదన్నారు. భారతదేశానికి వచ్చిన నాటినుంచి భారతీయ సంస్కృతి గూర్చి పరిశీలన జరుపుతున్నానన్నారు-

పాకిస్థాన్ పరిస్థితి ఘోరమైనదనీ, రాజ్యాంగ కుట్రలకు సంబంధించి అరెస్టుచేసినందున జాలును సంవత్సరాలు పాకిస్థాన్ జైళ్ళలోత అనుభవించానని, అందులో బలూచీ జైలు లాంటి దుర్భరమైనది మరొకటి వుండదనీ, అక్కడకూడా రెండు సంవత్సరాలు వున్నాననీ శ్రీజహీర్ అన్నారు.

పాకిస్థాన్ రాజకీయాలగూర్చి ప్రస్తావిస్తూ ప్రజా తంత్రమూ, ప్రగతి శీలమూ బలహీనులు పాకిస్థాన్‌లో విజయం పొందగలుగుతాయని ఆశిస్తున్నానన్నారు. బెంగాలులో ప్రగతిశీల శక్తులు చాలావరకు విజయము సాధించినవి. పశ్చిమ పాకిస్థాన్‌లోకూడా ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్. జి. యం! సయీద్, మియాన్ ఇఫ్తికారుద్దీన్, డాక్టర్ ఖాన్‌సాహెబ్ గారలు,ముస్లింలీగ్‌పై విజయం సాధించగలుగుతారని ఆశిస్తున్నానని శ్రీ జహీర్‌అన్నారు.

తను ఇండియాలోనే ఉండిపోవాలని నిశ్చయించుకున్నానని ఆయన అన్నారు.

ఉర్దూభాష సర్వతోముఖాభివృద్ధికై స్వచ్ఛందకృషిపూర్వక

నగరంలో మూడుదినాల ఉర్దూమహాసభల పరినమాప్తి

హైద్రాబాద్, మే 20

కొత్తరాష్ట్రాల్లోభాషావాద మైనారిటీలహక్కుల రక్షణలను ఉర్దూ భాష అభివృద్ధిని కోరుతూ నేడు అఖిల భారత ఉర్దూ మహాసభ తీర్మానించింది. మూడురోజుల ఉర్దూ మహాసభలు నేడు 9 తీర్మానాల ఆమోదంతో ముగిశాయి.

దేశంలో మిగిలినఅన్నిభాషలూ ముద్రణకుగాను పైపుపద్ధతిని అనుసరిస్తూంటే ఉర్దూమాత్రమే ఇంకాలిపితో పద్ధతికి కట్టుబడి ఉన్నదనీ ఉర్దూలిపి మరింత తేలికగా ఉండేట్లు మార్చడానికిపూనుకోవాలనీ హైద్రాబాద్ మాజీ విద్యా కార్యదర్శి నజ్జార్ మీర్జా నేటి దర్పలలో నూచించారు. మరికొందరు కూడా ఉర్దూలిపి మార్పును గురించి ప్రసంగించారు. కాని యీ సమస్యపై తీర్మానమేమీ చేయబడలేదు.

తీర్మానాల వివరాలు

మొదటి తీర్మానంలో అఖిల భారత ఉర్దూమహాసభ ప్రాథమిక విద్య మాతృభాషలోనే జరగడానికి సౌకర్యాలుకల్పించాలనీ ఉర్దూ భాష మాట్లాడేవారు గణనీయ సంఖ్యలో ఉంటే మాధ్యమిక విద్యకూడా ఉర్దూలో జరుగాలనీ హైద్రాబాద్ వంటి ఉర్దూప్రాధాన్యంగల రాష్ట్రాలలో ఉర్దూబోధన భాషగా కాలేజీలు, ఉర్దూ ఉపాధ్యాయుల శిక్షణ కళాశాలలు ఏర్పాటు కావాలనీ అన్ని యూనివర్సిటీలలో ఉర్దూ శాఖల ఏర్పాటు జరగాలనీకోరింది.

ఆలిండియా రేడియోలో ఉర్దూ ప్రోగ్రాములపట్ల నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ ఢిల్లీలో ఉర్దూవిభాగం వేరే ఉండాలన్న మూడో తీర్మానంలో పేర్కొనబడింది.

ఎస్-ఆర్-సి-సిఫార్సులలో భాషావాద మైనారిటీలకు కల్పించాలన్న రక్షణలను ప్రస్తుతఎస్-ఆర్-బిల్లులో చేర్చాలని మూడో తీర్మానాన్ని ఉర్దూమహాసభ ఆమోదించింది.

ప్రభుత్వ భారత స్వాతంత్ర్య సంగ్రామ శతాబ్ద్యుత్సవ సందర్భంగా 1957 మేలో స్వాతంత్ర్య పోరాటంలో ఉర్దూ పాత్రను వివరించేగ్రంథం ప్రచురించడానికి నాలుగో తీర్మానంద్వారా తలపెట్టబడింది-ఈ గ్రంథం ఉర్దూ, దేవనాగరిలిపులలో ముద్రింపబడగలదు.

ఇండియా-పాకిస్థాన్ దేశాలమధ్య గ్రంథాన్ని సంబంధనలను నడపలించాలని కోరుతూ మరో తీర్మానం కావింపబడింది. ఉర్దూమహాసభ నేటి చర్చలలో ప్రజలు చదువుకోరుసాహిత్యంకొరకు అర్రులు చాచుతున్నందుకు విచారం వెల్లడించబడింది. సుదర్శన్ మోహనకాలియా మాట్లాడుతూ ఇండియాలో ఉర్దూజర్నలిజం చాల అధమ స్థాయిలో ఉన్నదని విమర్శించాడు.

ఉర్దూ భాషాభివృద్ధికి ప్రభుత్వ సహాయాన్ని చూడకుండా స్వతంత్రంగా వ్యవస్థలు స్థాపించండనీ, అంజుమన్ తరక్కీ ఉర్దూ శాఖలను ఎల్లెడలా ఏర్పాటు చేయాలనీ ఉర్దూ అభిమానులను కోరుతూ తీర్మానించబడింది. ఉర్దూ సారస్వతాభివృద్ధికై బుక్‌క్లబ్‌ల ఏర్పాటు సూచించబడింది.

ప్రొ॥ ముజీబ్ తనఅధ్యక్షోపన్యాసంలో ఉర్దూమహాసభలో చేసిన తీర్మానాలను అమలు జరుపాలని కోరారు- అంజుమన్ తరక్కీఉర్దూ కార్యదర్శి హబీబుర్రహమాన్ కృతజ్ఞతలతో సభలుముగిశాయి.

రష్యా పర్యటన గురించి మోలెట్ అభిప్రాయం

మాస్కో, మే 20

బ్రిటిష్ ప్రధాని శ్రీ గై మోలెట్ పత్రికా విలేఖరులతో ప్రసంగిస్తూ సోవియట్ నాయకులను ఫ్రాన్స్ రమ్మని ఆహ్వానించారు. అందుకేమీ తేదీ నిర్ణయం కాలేదు కాని దౌత్య సంబంధాలవారు ఆ తేదీలను నిర్ణయింతగలరని ఆశించబడినది. పెరిగిన ప్రసంగం తదుపరి విలేఖరులతో మాట్లాడుతూ, తనదేశాన్ని ఎవరితోనూ ఏలాంటి సంబంధాలుఉంచుకోవాలనే విషయంలోగాని తెగదెంపుల విషయంలోగాని తనతోరష్యన్లు చర్చించలేదు. తాను, సోవియట్ విదేశాంగమంత్రి ఉభయ దేశాల సన్నిహిత సంబంధాలు కలిగి ఉండుటకు అనువగు అంశాలపై చర్చ జరిపాము. ప్రస్తుతం ప్రపంచంలోప్రబలియున్న విషపూరిత వాతావరణాన్ని తొలగించుటకే మా ఇరుదేశాల సంభాషణలు తోడ్పడతాయని శ్రీ మోలెట్ ఉద్ఘాటించారు.

కమ్యూనిస్టు పార్టీ సభ్యత్వం

న్యూఢిల్లీ, మే 19

భారత కమ్యూనిస్టుపార్టీ ప్రస్తుత సభ్యత్వసంఖ్య 1,25,000 అని పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ అజయకుమార్ ఘోష్ నేడు విలేఖరులతో మాట్లాడుతూ చెప్పాడు. గత రెండు సంవత్సరాలలో పార్టీ సభ్యత్వం 35,000 హెచ్చిందని శ్రీ ఘోష్ అన్నాడు.

నల్లగొండలో కాలేజీ స్థాపనకు సన్నాహాలు

జిల్లా పురపాలక సంఘంవద్ద సుమారు లక్ష రూపాయలు

నల్లగొండ, మే 20

కాలేజీ నిర్మాణ నిమిత్తం నల్లగొండ ఆర్థిక సంఘం నేడు శ్రీ పి-వి రంగారావు ఇంట్లో సమావేశమైంది. సమావేశంలో శ్రీ పి-వి రంగారావు శ్రీ బి-వి-ఆర్-యన్ రావు గార్లు మంత్రులను ఇతర ఉన్నతోద్యోగులనుకలిసి కాలేజీ స్థాపన విషయమై బాగోగులను చర్చిస్తారు. నల్లగొండ జిల్లా పురపాలక సంఘం ఇంతవరకు వ్యయపరచక అట్టిపెట్టిన ఒక లక్ష రూపాయలను కాలేజీ నిమిత్తం కేటాయించవలసిందిగారాష్ట్రముఖ్యమంత్రిని కోరుటకు శ్రీ రంగారావు ప్రభృతులు ప్రయత్నిస్తారు.

శ్రీ ఆర్-శ- రెడ్డి నిన్న దేవరకొండకుపోయి కాలేజీ విషయంలో తీసుకొనదగు చర్యల రిపోర్టును చదివినారు. కార్యనిర్వాహకవర్గం సూర్యాపేటకుపోయి అక్కడివారిని కాలేజీ నిమిత్తం విరాళాలు ఇవ్వడానికి అభ్యర్థించడానికి నిశ్చయించింది. జిల్లా కలెక్టరు ఇతర ఉద్యోగులు యీ విషయంలో మంచి ఉత్సాహం చూపుతున్నారు.

యమ్-యస్ రెడ్డి నిన్న భువనగిరి ఇంతవరకు కాలేజీ నిర్మాణ నిమిత్తంపోగైనడబ్బు వివరాలను తెలియజేశారు.

దక్షిణకొరియాప్రభుత్వరాజీనామా

అధ్యక్షఎన్నికల్లో చుక్కెదురుపర్యసితివల్ల

సియోల్, మే 20

దక్షిణకొరియా మంత్రివర్గసభ్యులందరూ యీనాడు ఒక్కుమ్మడిగా తమ రాజీనామా పత్రాలను అధ్యక్షుడు సింగ్మన్‌రీకి అందజేశారు. దక్షిణకొరియా ఉపాధ్యక్షఎన్నికల ఫలితాలనుబట్టి ప్రభుత్వ పక్షానికి తగినబలంలేకపోతేనందున యీరాజీనామాలు నేడు అందజేయబడ్డాయి.

దక్షిణకొరియాఉపాధ్యక్షుండనికి ప్రభుత్వపక్ష అభ్యర్థి లీకీపాంగ్ ఓడిపోయి ప్రతిపక్ష అభ్యర్థి చాంగ్ చాంగ్ మియాన్ ఎన్నికయ్యాడు.

సి గ్మన్‌రీ నూతన మంత్రివర్గ నిర్మాణానికి త్వరలో పూనుకోగలడు.

దక్షిణ కొరియా అధ్యక్ష ఎన్నికల ఫలితాల దృష్ట్యా మంత్రివర్గ రాజీనామా ఇవ్వవచ్చునని నిన్న అందినవార్త నేడునిజమైందన్నమాట. నిన్నది. అయితే ఈ రాజీనామాను అధ్యక్షుడు సింగ్మన్‌రీ అంగీకరించకపోవచ్చును.

గత ఎన్నికలలో అధ్యక్షుడు రీకి, ఉపాధ్యక్షుడు లీకీపాంగ్‌కు ఎవరికి ప్రతిశత ఓట్లురావాలని మంత్రివర్గ పక్షమైనలిబరల్ పార్టీ శాసించింది. కాని రీకి ఏభై ప్రతిశత మాత్రమే ఓట్లు వచ్చినవి. ఉపాధ్యక్ష పదవికి లీకీపాంగ్‌ను ప్రతిపక్ష అభ్యర్థి ఓడించాడు.

దీనితో ప్రభుత్వానికి ప్రజాబలం తగినంత లేదని మంత్రివర్గం భావించింది.

బుద్ధపరినిర్వాణ జయంతివారం

ఆధునిక సమస్యల పరిష్కారం

బుద్ధుని సందేశమే తరణోపాయం

[డాక్టర్ సి.పి. రామస్వామి అయ్యర్]

ఆధునిక సమస్యల పరిష్కారానికి బుద్ధభగవానుని జీవితం నుంచీ, సందేశాల నుండీ సంగ్రహించిన నీతిపాఠాలు ఎంతైనా ఉపకరించగలవు. ఇటీవల వైజ్ఞానిక రంగంలో మనం సాధించిన ఘన విజయాలేమి, సిద్ధింపజేసుకొన్న ఐహిక సుఖ సౌభాగ్యాలేమి భవిష్యత్తును గురించి మన హృదయాలలో ఆశాజ్యోతులేమి వెల్గింపలేక పోయాయి. సరేకదా కించిత్తు కూడా ఆత్మవిశ్వాసాన్ని రేకెత్తించలేకపోతున్నై. "ప్రస్తుత పరిస్థితులిట్టిమాస్తే, మానవజాతి యొక్క ఆలోచనలనూ, దృక్పథాన్ని పునరుద్దీపింపజేయటానికి ఏదో ఒక ప్రగాఢమైన విశ్వాసం అవశ్యకమని తోస్తున్నది" అని హరోల్డులాస్కీ వంటి పురాతన సంప్రదాయ విరోధి అయిన ప్రజ్ఞాశాలి వ్యాఖ్యానించడం గమనార్హం. మన ప్రస్తుతపు విలువటా, ప్రమాణాలూ, నిరుపయోగమై పోయినవనీ, నిస్పృహకు అలవాలమైన యుగసంధిలో మనం జీవిస్తున్నామనీ యీ మాటలలో ధ్వనిత మౌతుంది.

ఈ నిస్పృహవల్ల అనేక రకాల అనర్థాలు పుడుతున్నాయి. అనేక రకాల మూఢ నమ్మకాలు తలలెత్తినాయి, కొత్తరకాల విగ్రహారాధన బయలుదేరింది. పాతకాలపు మంత్ర తంత్రాలస్థానే మానసిక తత్వశాస్త్రం అనీ, మానసిక వైద్యశాస్త్రం అనీ కొత్త శాస్త్రాలు అవతరించాయి. పాలకుల దయాధర్మాలమీద ఆధాత పడితే పీడితులకు ఎన్నటికీ మోక్షం ఉండదనే లెనిన్ సిద్ధాంతం. వర్గ పోరాటం అనివార్యం అనే కమ్యూనిస్టు సిద్ధాంతం ప్రతిపాదితమైనాయి. భూతలంమీదనే స్వర్గాన్ని అవతరింపజేయాలనే ఆశయం వీటన్నిటికి పునాది.

అయినప్పటికీ అణుశక్తి ప్రదర్శనలూ, ప్రచ్ఛన్న యుద్ధాలతనే మనస్సాక్షులంగడుపుతున్నాం, మనం కలలుగనే స్వర్గానికి యింకా పునాదిరాయికూడా వెయ్యలేదు. మానవజాతి సందిగ్ధావస్థలో పడి కొట్టుమిట్టాడుతోంది. తమ మనస్సులకు శాంతి స్థయిర్యాలు ప్రసాదించే ప్రాపు కోసం మానవజాతి అన్వేషిస్తున్నది. ఈ విషమావస్థలో మనకు చిత్తశాంతి సమత్వం ఏర్పడాలంటే, బుద్ధ భగవానుని సందేశాలను అవలంబించడం తప్ప మనకు వేరే ఉత్తమ మార్గం లేదు,

అటువిషయవాంఛలతో కూడిన లాలసజీవితాన్నీ, ఇటు ఘోరమైన ఇంద్రియ దమనాన్నీ రెంటిని పరిహరించి, మధ్యమమార్గాన్ని అనుసరించాలని బుద్ధభగవానుడు బోధించారు.

పరమత సహనం, సార్వజనీన సౌభ్రాత్రం అయన సందేశానికి జీవగర్రపంటివి. ఒకసారి అంబాపాలి అనే అస్థాన నర్తకి అతిథ్యాన్ని స్వీకరించిన సందర్భంలో అయన అలా అన్నారు:. జనసామాన్యానికి ఒక విధంగానూ, అంతరంగిక శిష్యవర్గానికి మరోవిధంగానూ నేనెప్పుడు బోధించలేదు. సత్యాన్ని గురించీ ఉపదేశించేటప్పుడు, అయన ఏమీ దాచడు. తథాగతుడు బుద్ధకాముష్టి కాదు. భక్తులు యింకేదైనా సందేశం ఇవ్వవలసిందని అయనను కోరినప్పుడు, తాను కేవలం పథితుణ్ణి మాత్రమేననీ, సమాజం లేదా సంఘం తనమీద ఆధారపడకూడదనీ, ఎవరికివారు ఆత్మవిశ్వాసము, వివేచన అలవరుచుకోవాలనీ బుద్ధ భగవానుడు హితబోధ చేశారు. కొన్ని నిర్దిష్ట ప్రయోజనాలను సాధించడానికి ఏలుగా ఆచరణ యోగ్యమైన మార్గాలను అయన నిర్దేశించారు. వివేకవంతులైనవారు చంచలమైన మనస్సును పట్టువలతో నిగ్రహించి, నిశ్చలం చెయ్యాలని ప్రబోధించారు. తననుకూడా ఒక దేవతకింద విగ్రహారాధన చెయ్యకూడదని అయన నొక్కివక్కాణించారు. అవసరమైన కృషిఅంతా నీవు స్వయంగా చెయ్యాలి, తథాగతులు ఉపదేశకులు మాత్రమేఅని తన ముఖ్యశిష్యుడైన ఆనందునికి అయన నీతిబోధచేశారు.

ఆధ్యాత్మిక అశాంతి

మన వలెనే ఆధ్యాత్మిక సంక్షోభాలు చెలరేగుతున్న యుగములో జన్మించినప్పటికీ, బుద్ధుడు ధర్మం, కర్మ, సంసారం అనే హిందూమతంలోని ముఖ్యసిద్ధాంతాలను తోసివేయలేదు. అయన అనేక వ్రతాలను ఆచరించారు; అనేక ప్రలోభాలను అధిగమించాడు. దీర్ఘకాలం జీవిత సమస్యలను గురించి తలపోసి తపస్సుద్వారా పరమార్థాన్ని గ్రహించి, దానిని నిరంతరంగా ప్రచారం చేశారు.

ముఖ్యంగా అయన మధ్యమ మార్గాన్ని, సార్వజనీనమైత్రిని, అచంచలమైన నైతిక నిష్ఠను ప్రబోధించారు. వేదాంత చర్చలను, మీమాంసలను, సృష్టియొక్క ఆద్యంతాలను గురించిన, తర్కవితర్కాలను, పరలోకాలను గురించిన ఊహాగానాలను సాగించడం అయనకు ఏమాత్రం అభిమతం కాదు. ప్రకృతికి అతీతమూ, అతిలోకమూ అయిన విషయాలను గురించి అనవసరంగా చర్చలలో నిమగ్నులవడంవల్ల నైతిక ప్రమాణాలను మన కర్తవ్యాన్ని విస్మరించడం జరుగవచ్చునని అయన వాదించారు. కాని ఆత్మానుభూతిని అయన నిరాకరించారనడము పొరపాటు. ధర్మానుసరణమే బ్రహ్మలోక నివాసమని అయన బోధించారు.

స్వయంకృషియొక్క ప్రాముఖ్యం

పరమార్థసాధనకు స్వయంకృషి అత్యావశ్యకమనీ, సగుణబ్రహ్మ సిద్ధాంతానికి, ప్రకృతి ప్రక్రియలకూ పొత్తు కుదరదనీ అయన ఉద్ఘాటించారు. అనేకమంది కార్మికులు బుద్ధభగవానుని సంకుచిత బుద్ధిగల నాస్తిక వాదిగా వర్ణించారు.

కోసాంబీలో జరిగిన గురుశిష్య సంవాదంలో అయన యీ విషయమును గురించి ప్రస్తావించారు. ప్రక్కనున్న సింసవ చెట్టుకొమ్మల నుంచి కొన్నిఆకులు దూసి, వాటికేసి చూపిస్తూ "అడవిలోనున్న ఆకులన్నీ ఇవిమాత్రమేననిచెప్పడంభావ్యంకా" అన్నారు. "నేను తపస్సుద్వారా తెలుసుకొన్నదంతా మీకు చెప్పలేదు. పుణ్యం, పురోగమనం, సత్యం వీటికి ఆచరణరీత్యా దోహదంచేసే విషయములుమాత్రమే మీకు చెల్లడించాను", దీనినిబట్టి బుద్ధుడు కేవలం సిద్ధాంతవాది కాడనీ, సిద్ధాంతాలనుకాక, ఆధ్యాత్మికాభివృద్ధి మార్గాలను బోధించడమే అయన పనిగా పెట్టుకొన్నాడనీ విశదము అవుతుంది.

మాలుంఖ్య పుత్రుడనే ఒక శిష్యుడు, దేవతలనుగురించిమానవులకూ దేవతలకు గలసంబంధాన్నిగురించిన మీమాంసలో నిమగ్నుడై దారితెన్ను తోచక బుద్ధభగవానుని శరణువేడాడు. అయన శిష్యుని సందేహాన్ని నివృత్తిచేయడానికి యీ నీతికథ చెప్పారు:

శరీరంలో విషదిగ్ధమైన శరము గుచ్చుకొని బాధపడుచున్న వ్యక్తికి వైద్యుడెవడైనా తక్షణం చికిత్స చేయవలసి వుంటుంది. అంతేకాని, ఏ కుటుంబం లేదా ఏ కులానికిచెందిన వ్యక్తి ఆ బాణాన్ని ప్రయోగించాడో, ఆ వ్యక్తి పొడుగా? పొట్టా? అనే వివరాలన్నీ వైద్యుడు తనకు దెలియజెప్పే వరకు ఆ బాణాన్ని ఉంట్లోంచి తియ్యనియ్యనని దెబ్బతిన్న వ్యక్తి పట్టుపట్టడుగదా! అదేవిధంగా యీ జీవితములోకూడా తెలుసుకోవలసిందల్లా ఏమిటంటే, ప్రపంచంలో ఎంతో దుఃఖం ఉందనీ, ఆ దుఃఖ నివృత్తికి మార్గం ఫలానా అనీ, అంతేగాని ఇతర విషయాలు మనకు అనవసరము."

బుద్ధుడు నీతి నియమాలను ఎప్పుడూ త్రోసివేయమనలేదు. ఒక వ్యక్తికీ, మరోవ్యక్తికీ మధ్య ఉండే అడ్డుగోడలను నిర్మూలించివెయ్యమనీ, హేతువాద పరీక్షకు నిలవగలిగిన అభిప్రాయాలనీ స్వీకరించమనే వక్కాణించారు. బుద్ధుడు బోధించిన నిర్వాణం అంటే కేవలం విలువైనదై పోవడంకాదు. శృంఖలాబద్ధంకాని అమేయమైన ఆత్మజీవనమే నిర్వాణము అని అయన నిర్వచనం. సార్వజనీనమైన మైత్రి, కరుణ-ఇవే పరిపూర్ణత్వాన్ని అందుకోడానికి సాధనోపాయాలని బుద్ధుడు బోధించాడు.

బుద్ధునికి పూర్వమూ, అనంతరమూ కూడా హైందవ మతప్రవక్తలు యానుగుణాలను అవలంబించవలసిన అవశ్యకతను గమనించినప్పటికీ, "మిత్రస్య అహం చక్షుషా సర్వాణి భూతాని సమాకే- సర్వప్రాణుల సౌభ్రాతితో, మైత్రితో పరికిస్తాను- అని శుక్ల యజుర్వేదం ఉద్ఘాటించి ఉన్నప్పటికీ, ప్రాచీనయోగ విధానాలన్నీ వైయక్తికమైనవి. చిత్తవృత్తి నిరోధం ద్వారా ఏకాగ్రతను సాధించడానికే ముఖ్యముగా ఉద్దేశించబడినది. కాని బౌద్ధమతంలో అలా కాదు. బోధిసత్వులు పరమార్థాన్ని సాధించిన తర్వాత తిరిగి జనపదాలకు వెళ్ళి అధివ్యాధిపీడితులైన సాధారణ ప్రజానీకానికి ఆచరణద్వారా బోధనద్వారా మార్గదర్శకులు కావాలి.

బుద్ధుని ప్రభావం

బుద్ధుని ప్రభావం ముఖ్యముగా వర్ణాశ్రమ వ్యవస్థను విచ్ఛేదం చేయడానికి ఉపయోగపడింది. మానవుని యొక్క ఆత్మగౌరవాన్ని, సమానత్వాన్ని ప్రచారం చేసిన ప్రప్రథమ వ్యక్తి బుద్ధుడు. ధర్మపథంలో బ్రాహ్మణవర్గంలో చెప్పినట్లు జటాజూటాలు ధరించడంవల్ల, వంశ గౌరవమువల్ల కేవలం కులాన్నిబట్టి, ఏ వ్యక్తీ బ్రాహ్మణుడు కాడు, సత్యవ్రతుడై ఋజుత్వం కలిగిన వ్యక్తి, మనస్సు చేతగాని వాక్కుచేతగాని, శరీరంచేత గాని ఎవరికి నొప్పి కలిగించనటువంటి వ్యక్తి మాత్రమే బ్రాహ్మణుడు". బుద్ధభగవానుని సందేశాలూ బోధలూ సంకరమై, భ్రష్టమైపోకపూర్వమే అయన అనుయాయులలో ప్రముఖులైన అశోక చక్రవర్తి వాటిని శిలాశాసనాలలో అక్షరరూపం ఇవ్వడం నిజంగా మన అదృష్టం. ఉదాహరణకు ఒక శిలాశాసనంలో ఇలా ఉంది:-

"సదుపాయస్తవ సాధుః కమిని అన్యమన సో ధర్మః శుణుయుశ్చ, శుశ్రూషశ్చ"సర్వమత సామరస్యమే సర్వమానవజాతికి మంగళ ప్రదం అని దీని తాత్పర్యం. కళింగ రాజ్యాన్ని గెల్చిన తర్వాత అశోకుడు పశ్చాత్తప్త హృదయుడైనాడు. నిజానికి హింసద్వారా సాధించిన విజయం పరాజయమేనని అయనగుర్తించాడు. సరిహద్దు ప్రజలను అయన దయతో చూడడం, సర్వమానవ సౌభ్రాత్రంతో అయన చేసిన సేవ, బుద్ధభగవానుని ప్రబోధ ప్రభావానికి ఉజ్వలమైన తార్కాణాలు.

బుద్ధభగవానుని సంపూర్ణ నైతిక స్వచ్ఛతకూ కారుణ్యానికి లేశమైనా కళంకాన్ని ఆపాదించే సంఘటనలేని చరిత్రలో ఎంత వెదికినాకనింపచదు. రాజర్షియొక్క లక్షణాలు, భక్తుని భక్తి పారవశ్యం అయనలో మూర్తీభవించాయి.

"ఆసియా ఖండపు అమర జ్యోతి" అనే శీర్షికతో ఆర్నోల్డు కవి రచించిన గేయం యీ సందర్భంలో జ్ఞప్తికి తెచ్చుకోవడం సముచితం.

ఈ వైశాఖ పూర్ణిమ పర్వదినం నాడు, బుద్ధ భగవానుని బోధనలను జీవితాన్ని సంస్మరించడం మన పవిత్ర కర్తవ్యం. బార్తలెమీ సెంటిహిలైర్ వంటి ప్రతికూల విమర్శకుడు కూడా బుద్ధభగవానుని సర్వసుగుణఖని అనీ, అయన ఆత్మ విశ్వాసం శౌర్యం, స్వార్థత్యాగం తాత్పర్యం మైత్రి నిరుపమానమైనవనీ, ప్రశంసించాడు. ప్రపంచ శ్రేయస్సుకోసం అమేయమైన మైత్రీ భావాన్ని అపారమైన స్వార్థత్యాగాన్ని ప్రదర్శించాలని అయన వచించినాడు.

"బౌద్ధమతస్థులకూ తదితరులకూ భేదం ఏమిటంటే బౌద్ధమతాన్ని అవలంబిస్తున్నామనీ బౌద్ధమతానుయాయులకు తెలుసును. కాని తత్వతః తాము కూడా బౌద్ధులమే అనే విషయం తదితరులకు తెలియదు. అని ఒక చైనా దేశీయుడైన ముని ప్రవక్తించాడు. నూతలో వ్యక్తమౌతున్న సార్వజనీనత పరమత సహనమే బౌద్ధమతం పెట్టిన మహాభిక్ష.

.....

ఉద్యోగినులకు వసతిగృహాలు

పథకానికి కేంద్రసంస్థ ఆమోదం

న్యూఢిల్లీ, మే 20

పెద్దపెద్ద నగరాలలో ఉద్యోగినులకు వసతిగృహాలు నిర్మించడానికి నిన్న సమావేశమైన కేంద్రసాంఘిక సంక్షేమసంస్థ నిర్ణయించింది- ఈసమావేశానికి శ్రీమతి దుర్గాబాయి దేశముఖ్ అధ్యక్షత వహించారు.

ఏవైరెండువందల రూపాయలకుమధ్య జీతం సంపాదించుకుంటూ, టైపిస్టులుగానూ' గుమాస్తాలుగానూ, నర్సులుగానూ టెలిఫోనుఆపరేటర్లుగానూ పనిచేస్తున్న మహిళలకు యీవసతి గృహాలునిర్మించబడుతాయి-

1951-55వ సంవత్సరపు యీసంస్థ ఖర్చుల ఆడిట్‌నివేదికను యీసమావేశంపరిశీలించి ఆమోదించింది- సంక్షేమకార్యక్రమ కేంద్రాల భవననిర్మాణ కార్యక్రమాలపాల పురోగతి నివేదిక కూడా యీసమావేశంలో పరిశీలించబడింది: పదకొండు కాస్ట్రాలలోని రెండువందలపైచిలుకు కార్యక్రమ కేంద్రాలలో భవననిర్మాణానికి 1956 ఏప్రిల్ నెలాఖరువరకూ 8,89,000 రూపాయలు మొత్తం మంజూరుచేయబడింది-

శరణార్థులకు ఆర్థిక సహాయం

న్యూఢిల్లీ, మే 20

1956 ఫిబ్రవరిమాసాంతంవరకూ ఆర్థికపునరుద్ధరణశాఖవారు నిర్వాసితులకు ఋణాలరూపంగా సుమారు 1012.29 లక్షల రూపాయలు పంపకంచేశారు.

1956 మార్చి 31వ తేదీలోగా సుంజారైనమొత్తం 1256.96 లక్షలు ఇందులో పశ్చిమ పాకిస్థాన్ నుండి వచ్చిన శరణార్థులకు 322.46 లక్షలు తూర్పు పాకిస్థాన్‌నుండివచ్చిన శరణార్థులకు 434.50 లక్షలు పంపకం చేయబడ్డాయి.

తూర్పు పాకిస్థాన్ నుండి వచ్చిన నిర్వాసులు కొత్తగా పెట్టుకొన్న 5,262 దరఖాస్తులను పురస్కరించుకొని 67.37 లక్షలు మంజూరుచేయబడింది-

1956 మార్చిలోగా శరణార్థులు ఋణాలకు అధికారులకుపెట్టుకొన్న దరఖాస్తుల సంఖ్య 87,264. ఇందులో 71,028 దరఖాస్తులనువరిశీలించి ఉత్తర్వులు జారీచేయడమైనది-—

ఘన విమానం

లాస్‌ఏంజిలిస్, మే 20

నార్త్ అమెరికన్ ఏవియేషన్, ఇన్‌కార్పొరేటెడ్, అనే కంపెనీకి అనేక లక్షల డాలర్ల ఖరీదుచేసే ఎఫ్- 100 ఎఫ్ అనే సూపర్ సాబర్ విమానాన్ని తయారు చెయ్యవలసిందని ఆర్డరు యిచ్చామని, అమెరికన్ వైమానిక కార్యాలయం ప్రకటించింది- ప్రస్తుతం అమెరికన్ విమాన దళాలలో వున్న జెట్‌ఫైటర్ విమానాలను పోలినది ఇది- ఇది ప్రపంచంలో అన్ని విమానాలకంటే ఎక్కువ వేగంగా ఎగురగల పుప్పొడితంవున్న ఫైటర్ విమానాలలో ఒక్కటైనవానికుడు మాత్రమేకూర్చోవచ్చు. ఈకొత్తది ఇద్దరుకూర్చోడానికి వీలుగావుంటుంది- ఇది సమతలంలో ఎగురుతూన్నప్పుడయినా సరే, ఏటవాలుగా పైకిఎగురుతూన్నప్పుడయినాసరే శబ్దవేగాన్ని మించి వెళ్ళే ఫైటర్-బాంబర్ విమానంగాను- అంటే అన్నింటినీ మించి ఫైటర్ విమానంగా- లేదా ఇంటర్‌సెప్టర్ విమానంగాను ఉపయోగించే లాగ డిజైను చెయ్యబడింది.

ఉత్తుంగ తుంగా నదీ జలాల సద్వినియోగం

తుంగనది మైసూరులోని తన తోబుట్టువైన భద్రవదికంటే ఎక్కువజల సమృద్ధికల్గినది. బహుశః దానికంటే ఎక్కువ లోతోపకారక మైనదికూడా. తుంగనది దిక్కుగలూరు జిల్లాలో పడమటికనుమలలో గంగమూల వద్దపుట్టి, ఈశాన్యదిశగా కొంతమారం ప్రవహించి, షిమోగాజిల్లాలో కుడ్లీవద్ద భద్రతోకలుస్తుంది. అక్కణ్ణుంచి తుంగభద్ర ఉత్తరదిక్కుగా ప్రవహించి, హరిహర్ వద్ద మైసూరురాష్ట్రంనుంచి నిష్క్రమిస్తుంది. తుంగనదిఆరగాణిలో అనుటవద్ద వర్షపాతం 350 అంగుళాలు ఉంటుంది. మైదానాలలో అమోగావద్ద రమారమి 33 అంగుళాలు ఉంటుంది. దీనిఫలితంగా సాక్రబైల్ వద్ద 1941 లో 96200 క్యూసెక్కుల నీరు ప్రవహించింది. కాగా 1924 లో బ్రహ్మాండమైన వరదలు వచ్చినప్పుడు అదేచోట తుంగనదిలో ప్రవాహం 2,40,000 క్యూసెక్కులవరకు పెరిగింది. కాని నదిలోఇలాఅదాటుగా వరదలు రావడంవల్ల, షిమోగాజిల్లాలలోని మెట్టప్రాంతాలకు కలిగేప్రయోజనం శూన్యం. అందువల్ల తుంగనదీ జలాలను సద్వినియోగ పరచడానికి అనేక రకాల పథకాలను తయారుచేసి పరిశీలించడం జరిగింది. సాక్రబైలువద్ద ఒక రిజర్వాయర్ను నిర్మించాలని తలపెట్టబడింది. భద్రఅనకట్టస్థలం వలేసాక్రబైలుకూడా బ్రహ్మాండమైన తుంగనదీ జలాలను అరికట్టడానికి ఎంతో అనువైనస్థలంకాని రెండు కారణాలవల్ల ఈపథకాన్ని అమలుజరపడానికి వీలుకాకపోయింది. ఒకటి ఇక్కడ రిజర్వాయర్ను నిర్మిస్తే ఎంతో సారవంతమైనభూమి నీటమునిగిపోవలసివస్తుంది. రెండు, దిగువన ఉన్న యితరరాష్ట్రాల ప్రజలఅవసరాలనుకూడా లెక్కలోకి తీసుకోవలసి ఉంటుంది. అందువల్ల ఒకరాజీమార్గం అవలంబించబడింది. అదేమిటంటే, నంగమస్థానంవరకు ఇద్దరిన అద్దరిన ఉన్నవరపు ప్రాంతాలకు సాగునీటిని సరఫరాచేసేదుకువీలుగామైసూరులో ఒకఆనకట్టను నిర్మించడం, రెండు, హోస్పేటవద్ద తుంగభద్రపై యింకొకటి బ్రహ్మాండమైన అంతరరాష్ట్రీయ ప్రాజెక్టునొకదానిని నిర్మించడం తుంగభద్రనదీ జలాలను సద్వినియోగపరచడానికి ఆంధ్ర, హైదరాబాదు, మైసూరురాష్ట్రాలు సమష్టిగాచేస్తున్న కృషి అంతరరాష్ట్రీయ సహకారానికి నిజంగా ఒకనిరుపమానమైన నిదర్శనం.

ప్రాజెక్టు

తుంగ ఆనకట్ట షిమోగాకుఎగువను 7 మైళ్ళలోఉంది. తొలిఆనకట్టలో 1200 అడుగులపొడవున రాళ్ళతో కట్టబడిన భాగంకొంత. ఎడమవైపున 680 అడుగులపొడుగున మట్టితో కొండ పార్శ్వంవరకూ కట్టిన భాగం కొంతఉన్నాయి. పునాది భాగాలలోతుగాఉన్న ప్రాంతంలోరాళ్ళతోకట్టినభాగం ఎత్తు అట్టడుగునుంది సుమారు 60 అడుగులుఉంటుంది. ఆనకట్ట రెండువైపులనుంచి కాల్వలు త్రవ్వబడ్డాయి. ప్రస్తుతం ఈకాల్వలద్వారా హోన్నాలి షిమోగా తాలూకాలలో 21,500 ఎకరాలభూమి సాగవుతోంది. కాల్వతలుపులకుతోడు, ఎడమవైపున నూడు తూములున్నాయి తుంగ ఆనకట్ట నిర్మాణంలోఉన్న ఒకవిశేషం ఏమిటంటే నది ఉద్ధతస్థితిలో ప్రవహిస్తున్నప్పుడుకూడా దానిదేగానికి తట్టుకొనేటట్టు నిర్మింపబడింది. ఆనకట్ట గోడపొడుగునా దిగువభాగాన్ని అర్థవలయాకారంలో నిర్మించడంవల్ల, నదీజలం కిందికిపడి పైకిలేచి, పునాదులకు అట్టేప్రమాదం కల్గించకుండా ముందుకుసాగిపోతోంది.

ఎడమకాల్వ

ఎడమవైపున ఆరవైమూడుమైళ్ళ పొడవున హోన్నాలివైపుగా కాల్వ నడవబడింది. ఈకాలువలోకి నీటిని తరఫరాచేయడానికి ఆనకట్ట ఎడమభాగాన హెడ్‌రెగ్యులేటరూ, తలుపులూ అమర్చబడ్డాయి. ఈకాల్వ నుండా 550 క్యూసెక్కులనీరు ప్రవహిస్తుంది. ఇది షిమోగా, హోలలూరు బిలాయు, గోవింకొవి, హోన్నాలిమీదుగా వెళ్ళి షిమోగా, హోన్నాలి తాలూకాలలో యీ కాల్వకింద 16,500 ఎకరాలభూమి సాగవుతుంది. షిమోగావద్ద ఒకసొరంగం గుండాను, తొమ్మిది అక్విడక్టుల గుండాను ఈకాల్వ ప్రవహిస్తుంది. కాల్వ పొడుగునా ఇంచుమించు ప్రతిమైలు రాయివద్ద చిల్లికాల్వలలోకి నీరువదలడానికి తూములున్నాయి. జలమయమైపోయే కొన్నిగ్రామాలను స్థలాంతరాలకు బదిలీచేయాలనీ, కొన్నిలోయలకు మురుగునీటి పారుదల సౌకర్యాలు ఏర్పాటుచేయాలనీ, సంకల్పించబడింది

ఇక ఆనకట్ట పడమటివైపునతవ్వబడిన కాల్వ32మైళ్ళపొడవు ఉంటుంది. దీని గుండా130 క్యూసెక్కులనీరు ప్రవహిస్తుంది. దీనికింద 5,000 ఎకరాలుసాగు అవుతాయి ప్రాజెక్టునిర్మాణానికి 2.31 కోట్లు ఖర్చుఅవుతాయని అంచనా వేయబడింది. ఇందులో కిందటిడిసెంబరువరకు 1.7 కోట్లు ఖర్చుఅయింది. ఆనకట్టకింద మొత్తం 21,500 ఎకరాలు సాగుఅవుతుంది. అందులో 5,000 ఎకరాలు పంచదారచెరుకు సాగుకోసం ప్రత్యేకించబడింది;

ప్రాజెక్టునిర్మాణం 1948లో ప్రారంభమైంది. ఇప్పటికి ఆనకట్ట హెడ్ వర్క్సు పూర్తిఅయాయి. కాల్వల తవ్వకం యించుమించు పూర్తికావచ్చింది.

1954 జూలాలో కుడికాల్వకు ఆరుమైళ్ళపొడవున నీళ్లువదిలారు. ఎడమకాల్వకు ఇరవైఅయిదుమైళ్ళ పొడవున నీరు వదిలిపెట్టబడింది. రైతాంకం యీనడీజలాలను సద్వినియోగపరచుకొనేవిషయంలో అపూర్వమైనఆసక్తి తత్పరతాలు ప్రదర్శిస్తున్నారు. ఆనంవత్సరంలోనే రైతులు 6,500 ఎకరాల భూమిని సాగుచేశారు. 1955 జూలాలో ఎడమకాల్వ పొడవునా నీరు వదిలిపెట్టబడింది. కుడికాల్వలో 12 మైళ్ళపొడుగున నీరువదిలారు పదివేల ఎకరాలు సాగుఅయింది. పథ్నాలుగు నాటికి తక్కిన 11,500 ఎకరాలు సాగులోకి తేబడతాయి. గ్రామాలను స్థలాంతరాలకు మార్చడం, చిల్లకాల్వలుత్రవ్వడం, రోడ్లు మొదలైనవి నిర్మించడం కాల్వగట్టుపొడుగునా చెట్లుమొక్కలు నాటడం వగైరాపనులన్నీ వచ్చేసంవత్సరం మార్చినాటికి పూర్తిఅవుతాయి

హోస్పేటవద్ద వినియోగానికి కేటాయించబడిన నదీజలాలలో సగభాగం మాత్రమే ప్రస్తుతపథకం ప్రకారం ఉపయోగించుకోడానికి వీలవుతుంది. ముందుముందు యావత్తుజలాలను వినియోగించుకోగల్గినప్పుడు అదనపుఫలితాలు సమకూరుతాయి-

అయితే యింతమాత్రంతో తుంగనదీజలాలను పూర్తిగా వినియోగంలోకి తెచ్చుకొన్నట్లుకాదు. దిగువప్రాంతాలకు నష్టంకలుగనివిధంగా తుంగమీద ఒకఆనకట్టను నిర్మించడానికి వీలయే తరుణం భవిష్యత్తులో రావచ్చు. అప్పుడు స్టోరేజిఆనకట్ట నిర్మాణం ద్వారా అదనపు ఉత్పత్తిచేయడానికి వీలవుతుంది- ఇప్పుడు దేశంలో నిర్మించబడుతున్న ఇతర ప్రాజెక్టులతో పోలిస్తే తుంగప్రాజెక్టు చిన్నపథకమే అయినా దానినైసర్గిక రామణీయకత నిజంగా అతిలోకమైనది.

పుష్కరోత్సవం

దక్షిణగంగ గోదావరి

త్ర్యంబకాచల శిఖాగ్రమునందు నుదయించి
పాదలి యార్యావర్తభూమి దఱిసి
మలఁగి దండకవ నీమధ్యభాగమున నాప్రసవణా
చలప్రస్థ మొఱసి
పట్టిన శ్రీవీరభద్రేశు సేవించి తీరసోమేశుమందిరము డాసి
యేచి యనంతభోగేశ్వరస్థానంబు
రుద్రపాదములపైఁ ద్రోవ గాఁగఁ
గోటిపల్లీశు కోమలాంఘ్రులకు మొక్కి,
కుండలాముఖతీర్థంబుఁ గుస్తరించి
భీమమండలి డాపలఁబెట్టుకొనుచు,
గౌతమీ గంగ లవణాబ్ధిఁ గౌఁగిలించె.

—శ్రీ నాథకవి.

నదీగాథ

గోదావరీ శబ్దానికి "ప్రశస్తమయిన నీటినిఇచ్చేది" అని అర్థం. గోహత్యాపాతకాన్ని పోగొట్టడంవల్ల ఈనదికి ఈ పేరువచ్చిందని ఒక ఐతిహ్యం ఉంది. ఒకప్పుడు గొప్పకాటకంవచ్చి నీళ్ళూ, తిండిలేక దేశంఅంతా మహాక్షోభపడుతూఉండెను. బ్రహ్మగిరిలోని గౌతముని ఆశ్రమంమాత్రం అనావృష్ట్యాదిఈతి బాధలులేక సుభిక్షంగా ఉండెను. సామాన్యప్రజలేకాక ఇతర ఋషులుకూడా గౌతముని ఆశ్రయించి బ్రతుకుతూఉండిరి. తమతల్లి అయిన పార్వతికంటె శివునికిఎక్కువ ప్రేమపాత్రత అయనతలమీదనేఎక్కి కూర్చున్న గంగాదేవిని ఎలాగయినా భూమిమీదికి దించివేయాలని విఘ్నేశ్వరుడూ, కుమారస్వామీ, తమసోదరి జయతోవచ్చిబ్రాహ్మణవేషాలుధరించి గౌతమాశ్రమంలో నివశిస్తూ ఉండిరి. ఒకనాడు జయ గోరూపందాల్చి గౌతముని పొలంలోని సస్యాన్ని తినివేస్తూ ఉండగా అయన ఒక గడ్డిపరకతో ఆవును బెదిరించాడు, మాయాగోవు వెంటనే కిందపడి చచ్చిపోయింది. గోహత్యా పాతకం పోగొట్టుకోడానికి గౌతముడు శివునిగూర్చి తపస్సుచేసి అయన జడనుంచి గంగను తెచ్చి చచ్చిన ఆవుమీద ప్రవహింప జేయగా అది బ్రతికింది. గౌతమునిచేత తినికొని రాబడింది కనక గోదావరికి గౌతమిఅనికూడా పేరు.

కొండలమీద కాల్వలలో ప్రవహించే మనచేట ఒకశిలాచిత్రంనోటినుంచి నీటిబిందువులు ఒక కోనేరులో పడుతున్నది. అదేగోదావరి జన్మస్థానం. కొంతదూరంపోయి గోదావరి నాసిక చేరుతుంది. పూర్వంలక్ష్మణుడు శూర్పణఖ ముక్కుకోసినస్థలమట ఇది. ఇక్కడ పంచవటి అనేక్షేత్రంకూడా ఉంది. ఇక్కడ అయిదుమర్రిచెట్లు ఉన్నాయి. ఇక్కడికి వందమైళ్ళ దూరంలో పైఠాను పట్టణంఉంది. పూర్వం ఆంధ్రసామ్రాజ్యానికి పశ్చిమ రాజధానిగా ఉండిన ప్రతిష్ఠానపురం ఇది. పానుపానుపూర్ణ, మంజీర, ప్రాణహిత, ఇంద్రావతి, వరద, వేణుగంగ మొదలయిన ఉపనదులు సమర్పించిన కానుకలతో శోభాయమానమవుతూఆడుతూ, పాడుతూగెంతుతూ దుముకుతూ గోదావరి భద్రాచలం చేరుతుంది.

భద్రాచలం ప్రసిద్ధమయిన శ్రీరామక్షేత్రం. ఇక్కడ శ్రీరామనవమికిగొప్ప ఉత్సవం జరుగుతుంది. ఇక్కడికి కొంతదూరంలో పర్ణశాలఅనే చోటు ఉంది. సీతాలక్ష్మణ సమేతుడై శ్రీరాముడు ఇక్కడే పర్ణశాలనిర్మించుకొని వనవాసంచేస్తూ ఉండేవాడట, రావణుడు సీతను అపహరించినచోటు ఇదేనట. గోదావరి భద్రాచలం దాటిన తరవాత దానిలో శబరిఅనే ఉపనది కలుస్తున్నది. ఇక్కడ తూర్పుకనుమలలో గోదావరి సన్నని చీలికలై ప్రవహిస్తుంది. ఈకనుమలలోమిక్కిలి ఎత్తయినది ప్రస్రవణాచలం. ప్రస్రవణం అంటే పాపిడి. గోదావరికి ఈ కొండ అడ్డంగా అదిపాపిడిపెట్టుగా చిలిపోయింది. పాపిడికొండవాడుకలో పాపికొండ అయిపోయింది.

కొండలనుదాటి గోదావరిపోలవరం చేరేటప్పటికి ఒకమైలు వెడల్పవుతున్నది. పోలవరానికి ఉత్తరాన్ని మహానందీశ్వరమూ, దక్షిణాన్ని వీరభద్రస్వామి వెంచేసిన పట్టిసతీర్థమూ ఉన్నాయి. ఇక్కడికి ఇరవైమైళ్ళ దూరంలో గోదావరి పడమటిగట్టున కొవ్వూరుఉంది. ఇది గోపాదక్షేత్రం. గౌతముడు శివునిజడలనుంచి పారించినగంగను మాయాగోవుపై ప్రవహింపజేసి దానిని బ్రతికించినక్షేత్రం ఇదే.

కొవ్వూరికి అద్దరిని చారిత్రకప్రసిద్ధమయిన పుణ్యక్షేత్రరాజమహేంద్రవరంఉంది. ఇక్కడ 9096 అడుగుల పొడవైన రైలువంతెనఉంది. ఇదిఇండియాలోని పెద్దరైలువంతెనలలో రెండవది. ఇచ్చట కోటిలింగక్షేత్రం కాశీక్షేత్రానికి సమానమయినది. పండ్రెండు సంవత్సరాల కొకసారి ఇచ్చట గోదావరి పుష్కరం జరుగుతుంది. వేంగిదేశాన్ని పాలించిన చాళుక్య రాజులకు రాజధానీ నగరమయిన రాజమహేంద్రవరం ఆంధ్రుల విద్యాపీఠం. నన్నయభట్టు భారతరచనకు శ్రీకారం చుట్టింది ఈదివ్యక్షేత్రంలోనే.

రాజమహేంద్రవరానికి నాలుగుమైళ్ళ దక్షిణాన్ని ధవళేశ్వర మనే చోట గోదావరి పాయలై పోతున్నది. గోదావరీ మండలవాసుల శాశ్వత కృతజ్ఞతకు పాత్రుడైన సర్ ఆర్థర్ కాటన్ నిర్మించిన ఆనకట్ట ఇక్కడే ఉంది.

గ

నిజముకాని నమ్ముటకు వీలులేదు!

ఇప్పుడు శ్రేష్టమైనది నీవు పొందగలవు.
కోట్-ప్యాంటు- షేర్వాణి- బుష్‌షర్టు
తక్కువ ధరలలో కొనండి.

కట్ పీసులు

* ఉలెన్ * సిల్క్ * నూలు

ఆర్. పి. వర్మ

పత్తర్‌గట్టి పోస్టుఆఫీసు ఎదుట.
A. A. హైద్రాబాద్.

రైల్వే ప్రయాణీకులకు

మీ లగ్గేజిలో ఆభరణాలు, విలువైన రాళ్ళు, గడియారాలు, సిల్కులు, శాలువలు, కెమేరాలు, సంగీతవాద్యాలులేదా ఇతర,

ప్రత్యేకవస్తువులున్నాయా?

ఒకవేళ ఉన్నట్లయితే- వాటి రవాణా బాధ్యతను రైల్వేకు అప్పగించేముందు మీరు ఏలగ్గేజి ప్యాకెట్‌లోకాని రు. 300 విలువకన్న మించిన వస్తువులుంటే.

(1) బుకింగ్ సమయంలో వాటి విలువను వ్రాతపూర్వకంగా తెలియబరచండి.
(2) మామూలు రవాణా రేట్లుకు మించి వాటి విలువపై కొంతశాతం డబ్బు కట్టండి.

లేకపోతే రవాణాలో అవి నష్టమైనా, చెడిపోయినా, చెదరిపోయినా, బాధ్యత రైల్వే వహించజాలదు. పైన పేర్కొనబడిన వస్తువులేకాక కొన్ని ఇతరవస్తువులు కూడా "ప్రత్యేక వస్తువుల" జాబితా క్రింద మీకు రైల్వే టైంటేబిల్స్‌లో స్పష్టపరుపబడి ఉంటాయి. ఇందుకు సంబంధించిన వివరాలను మీకు దగ్గరలోఉన్న స్టేషను మాస్టరును కలిసి పొందగలరు.

సెంట్రల్, పశ్చిమ రైల్వేలు

రేడియో

హైదరాబాద్

111.0 మీటర్లు (730కి.లోపై)

సోమవారం, మే 21

ఉ॥ 6-50 సుప్రభాత్ (రి), 6-55 కార్యక్రమ వివరణ, 7-00 తె-వా, 7-15 ఎ. ఆర్. వెంకటరామన్, 7-45 క-వా, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 యశోదాబాయ్: ఖయాల్ భైరవ్ విలంబిత్ (ఏక్ తాల్) దృత్ (తీన్ తాల్) 8-45 బి. కమలాకర్: గీత్, 9-00 వ్రసార సమాప్తి.

మ॥ 12-30 భజనామృత్ (రి), 12-50 మ-వా, 1-00 నాట్, కవాలి (రి), 1-10 శేయనీ రాజనం (రి), 1-50 తె.వా, 2-00 వ్రసారసమాప్తి.

సా॥ 5-30 యశోదాబాయ్: ఖయాల్ పూరియా విలంబిత్ (ఏక్ తాల్) దృత్ (తీన్ తాల్), 5-45 అమీనా సుల్తానా: ఘజల్, 6-00 మరాటీలో కార్యక్రమము, 6-30 రాగ్‌రంగ్ (రి), 6-40 స్థానిక ప్రకటనలు, 6-45 గ్రామసీమ ఆరోగ్య విషయములపై శ్రోతల ప్రశ్నలకు డాక్టర్ జవాబులు, గీతావళి: ఎమ్. లక్ష్మీనరసింహాచారి, 7-00 తె.వా, 7-15 గ్రామసీమ చెరువు కాలువల సంరక్షణ, తర్ఫీదు ప్రసంగము జానపద గీతాలు: ఎం. లక్ష్మీనరసింహాచారి వార్తలు, అభిప్రాయములు బజారు ధరలు, వాతావరణము, 7.45 బి. కమలాకర్ గీత్, 8-00 ఆంధ్రలో బౌద్ధమతవ్యాప్తి ప్రసంగము ఎ. వీరభద్రరావు, 8-15 శ్రోతల ఉత్తరాలకు జవాబులు, 8-20 గీతావళి: ఎం. లక్ష్మీనరసింహాచారి, 8-30 రేడియో వార్తావాహిని (హిందీ), 8-40 ఎ. ఆర్. వెంకటరామన్, 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 రూపకము (హిందీ) (ఢిల్లీనుండి రిలే) 10-00 యశోదాబాయ్: ఖయాల్ బహార్ విలంబిత్ (తీన్ తాల్) దృత్ (తీన్ తాల్), 10-30 వ్రసారసమాప్తి.

వార్తలు - వ్యాఖ్యలు 'ముద్దసాని'

కాశ్మీరువివాద పరిష్కారం

మొన్న శ్రీకృష్ణమీనన్ విదేశ విద్యార్థుల సమావేశంలో మాట్లాడుతూ కాశ్మీరు అక్షరాలాఇండియా భూభాగమే కాబట్టి కాశ్మీరును పాకిస్తాన్ కోరడం భారతభూభాగాలైన హైదరాబాదునో, మైసూరునో లేక తిరువాన్‌కూరు-కొచ్చినో కోరడంవంటిదేనని గట్టిగా వక్కాణించారు. కాశ్మీరు సమస్యను సులభతరంగా పరిష్కారంచేయాలను నదుద్దేశంతో ఆరాష్ట్రాన్ని భారత పాకిస్తాన్ దేశాలు ఆక్రమించుకున్నవరకే వశపరచుకోవాలనిసూచించారు. దీనికు కాబోలు ఆసమస్యను ఫీకొను నిమిత్తం ఘటికుడైన శ్రీకృష్ణమీనన్ దేశులలో శ్రీనెహ్రూ పెట్టినట్లున్న మొన్నటినుండి శ్రీమీనన్ కాశ్మీరుపై చేస్తున్న ప్రకటనలపై భృవపడుతుంది.

పాకిస్తాన్ ప్రభుత్వం దౌర్జన్య పద్ధతుల ననుసరిస్తూ జూనాగడ్ ప్రాంతాన్ని ఆక్రమించుకున్నాక కాశ్మీర్ రాజు తన దేశప్రజలనుదురాక్రమణ దార్లనుండి కాపాడుమని భారత ప్రభుత్వాన్ని అర్థించడంవల్లనే భారత ప్రభుత్వం తన సైన్యాన్ని కాశ్మీర్ ప్రజలనంరక్షణార్థం పంపింది. కాబట్టి కాశ్మీరు ప్రజలకు ఇండియా ప్రభుత్వంతోఎట్టి ద్వేషమూ మక్కువ దురభిప్రాయమూ లేదు. నేడు పాకిస్తాన్ ప్రభుత్వం న్యాయరీత్యా కాశ్మీరు ప్రజలనుగాని కాశ్మీరు రాష్ట్రాన్నిగానీ వశపరచుకొనుశక్తి కుంటుపడ్డది కాబట్టి ఒక్క దౌర్జన్య పద్ధతియే ఆప్రభుత్వానికి శరణ్యమైనది. అందుకే పాకిస్తాన్ అమెరికా వంటదేశ ఆయుధ సామగ్రిని పొంది, అగ్నేయ ఆసియా, బగ్దాద్ సైనిక ఒడంబడికలలో జాగ్రాని పాకిస్తాన్, భారత ప్రభుత్వానికే గాక ఆసియా ఖండశాంతికే భంగంకలిగించుటకు సంకల్పించింది.

అందుకే మొన్న శ్రీ మీనన్ శ్రీనగర్‌లో ప్రసంగిస్తూ పాకిస్తాన్ ప్రభుత్వం జూనాగడ్ ప్రాంతంనుండి తమ సైన్యాలను ఉపసంహరించుకుంటేనుగాని కాశ్మీరులో సార్వజనిక ఎన్నికలకు అవకాశముండదనిఉద్ఘాటించారు. పాకిస్తాన్‌లో అమెరికాకు ఎంతసాన్నిహిత్యమున్నదూ కాశ్మీరు వివాదాన్ని మాత్రం మిత్రరాజ్యసమితి ద్వారా న్యాయనూత్రాల రీత్యా పరిష్కరించవలసి ఉంటుంది.

శేషమన్న ఆసియా ఖండంలో ఉన్నవిందిన అశాంతి కేవలం ఆసియా నుట్టుకే పరిమితమై యుండదని పాశ్చాత్య దేశాలు ముఖ్యంగా అమెరికా ప్రభుత్వం గుర్తిస్తే ఎంతోమంచిది.

అమెరికా సాయుధ దళాలు

ప్రపంచంలో చెలరేగ యున్నట్టి న్నాదపు గాలి దుమారాలను కొంత తగ్గించు ఉద్దేశంతోనే క్రిందటి సంవత్సరము రష్యా తన సాయుధబలాలలో 1,40,000 మందిని తగ్గించింది. రష్యాలో వచ్చిన యీ మార్పువల్ల పాశ్చాత్య రాజ్యాలలోగాని, అమెరికాలోగాని, ఏమాత్రం చలనము కలుగలేదు సరిగదా, రష్యా కావించిన యీ మార్పు కేవలం బూటకమనీ, ప్రచార సాధనమనీ అమెరికాతో సహా పాశ్చాత్యదేశాలు దుష్ప్రచారం చేయడం ఆరంభించాయి. దిక్కుతుద్దితో ఎవరెన్ని పనులు చేసినా ఎడుబీవానిలో అది లోపించడమువల్ల యిరుకులు చేసిన సత్కార్యాలన్నింటిలోను నలుపునే చెరుకుతనడం జగమెరిగిన సత్యం. అట్టి లోపం ప్రత్యర్థులలోగల మానసిక దౌర్బల్యాన్నే సూచిస్తుందిగాని యథార్థతకు యేమాత్రం ప్రతిబింబముగా పరిణమించజాలదు.

మొన్న అమెరికాలో సాయుధ దళాల దినోత్సవం జరిగిన సందర్భములో అమెరికా రక్షణ శాఖా మంత్రి శ్రీ చార్లెస్ విల్సన్ ప్రసంగిస్తూ, రష్యా సాయుధబలాలతగ్గింపు విషయంలో ఎన్ని మాయో సాయాలు పన్నినా మేము మాత్రం మా బలాలనేమాత్రం తగ్గించుకోలేదని ప్రకటించారు. కారణం, ప్రపంచములో సుస్థిరశాంతికి తగిన వాతావరణమింకా రాలేదని శ్రీ విల్సన్ భావిస్తున్నారట. వారం క్రితము బ్రిటన్ విదేశాంగశాఖా మాత్యులు శ్రీ హ్యూమిలన్ మాట్లాడుతూ బ్రిటన్ ప్రభుత్వానికి ప్రస్తుతం అధిక సైన్యంవల్ల పడుతున్న భారం యీతరవరకన్నదూ పడలేదని ప్రకటించారు. తాము సాయుధబలాలను కొంత తగ్గించుకొని దేశంలో పన్నుల భారాన్ని తగ్గించాలని అభిప్రాయ పడ్డారు. అయినా అది యెంతవరకు సాధ్యపడుతుందో విచారణీయాంశమే! ఎందుకన సైనిక సంధి కూటాలలో తక్కిన యూరపు దేశాలతోపాటు వీరుకూడా "ఒక కంచములోతిని ఒక మంచము"లో పవ్వళించువారే కాబట్టి మనకా శంక సహజంగా కలుగుతుంది. ఇంతకీ రష్యా యెడల పాశ్చాత్య రాజ్యాల హృదయాలు క్షాళితమైననాడు రష్యా చిత్తశుద్ధి గుర్తింప గలుగుతారనడానికి ఆస్కారం ఉంటుందేమో!

సింగపూర్ రాజకీయాలు

సింగపూర్ ప్రధానియగు శ్రీ డేవిడ్ మార్షల్ బ్రిటిష్ ప్రభుత్వంతో తన దేశ స్వాతంత్ర్యం విషయమై జరిపిన సంతనాలు ఇంతవరకొక సారి నిష్ఫలమైనవి. కారణమే మన సింగపూర్‌కు స్వాతంత్ర్యం ఇచ్చి నా బ్రిటిష్ ప్రభుత్వపు సైన్యాలు మాత్రం అక్కడే ఉంటాయనడంవల్ల శ్రీ డేవిడ్ అట్టి ఒప్పందానికి నమ్మతించలేదు. రెండు రోజుల క్రితం ప్రధాని శ్రీ డేవిడ్ మూడు నూతన ప్రస్తావనలను బ్రిటిష్ కలోనియల్ కార్యదర్శికుంపుచూచారు. 1 బ్రిటిష్ హౌజ్ ఆఫ్ కామన్స్, బ్రిటిష్ ప్రభుత్వం ఆంతరంగిక రక్షణల విషయంలో ప్రతిపాదించిన అంశాలను ఒప్పుకోవాలి. (2) సింగపూర్‌కు ఆంతరంగిక స్వాతంత్ర్యం లభించినాక అట్టి ప్రస్తావన బ్రిటన్‌లో స్థాపించబడు నూతన మంత్రివర్గం ముందు ప్రస్తావించబడాలి. (3) బ్రిటిష్‌రాణి తరఫున సింగపూర్‌లోఉండు ప్రతినిధి సింగపూర్ దేశస్తుడైఉండి బ్రిటన్‌తో ఏలాటి సంబంధంలేని వాడై యుండాలి.

పై విషయాలను శ్రీ దాని శ్రీ మార్షల్ మరియు సింగపూర్ కలోనియల్ కార్యదర్శి చర్చించడం జరిగింది. ఇవి చదవినాక కలోనియల్ కార్యదర్శి ఒక కుంటి సాకును తేవడియడంగూడ సంభవించింది. అదేమనగా సింగపూర్ ప్రధాని సింగపూర్ ప్రాంతీయులందరి ప్రాతినిధ్యం వహించడం కాబట్టి ఆయా ప్రతినిధులందరూ దీనిని చర్చించవలసి ఉంటుందని ఆయన అన్నారు. ఈ విధంగా బ్రిటన్ పాలకవర్గం సింగపూర్‌కు స్వాతంత్ర్యమివ్వడంలో ఏదో ఒక సాకును వెదకుతుందేగాని చిత్తశుద్ధితో సింగపూర్ ప్రజల వాంఛను ఈడేర్చుటకు ప్రయత్నించక పోవడం గర్హనీయం ఆసియా ఖండంలో పాశ్చాత్యులవలన ప్రాంతాలున్నంతకాలం ప్రపంచంలో సుస్థిర శాంతి నెలకొనడం దుర్లభం.

భారతసేవాశ్రమ సంఘ శాఖ స్థాపన

ముఖ్యమంత్రిచే నేడు ప్రారంభోత్సవం

హైద్రాబాదు, మే 20

భారతసేవాశ్రమ సంఘం భారత దేశంలో రిజిష్టర్ గావింపబడి సామాజిక, సాంస్కృతిక ప్రజాహితమైన కార్యరంగాలలో చాలాకాలంనుండి ప్రజాసేవ చేస్తున్నారు. పైసంఘపు ముఖ్య కార్యాలయం కలకత్తాలో ఉన్నది. దాని శాఖోపశాఖలు భారత దేశపు అన్ని ముఖ్య నగరాలలో వ్యాపించియున్నవి. భారతసేవాశ్రమ సంఘస్థాపకుడు స్వామి రామానందజీ మహారాజ్ గారు.

భారతసేవాశ్రమ సంఘపు ముఖ్యకార్యక్రమాలు; (1) సన్యాసుల వ్యవస్థను స్థాపించి పలువురు సన్యాసులకు సక్రమకార్యక్రమవిధానం నేర్పిందివారిని సమాజంలోకి పంపినేడు లౌకికులలో ప్రబలిపోతున్న నైతిక, ఆత్మిక పతనానికిగల కారణాలను తొలగించుటకు ప్రయత్నించుట (2) సంఘాలద్వారా, సాంస్కృతిక రాయబారాలద్వారా భారతదేశ సంస్కృతీ సభ్యతలను దేశంలోను, దేశాంతరంలోను ప్రబలింపజేయుట. (3) సమాయ కార్యక్రమాలద్వారా వరదలను, కరువును, అంటువ్యాధులను, భూకంపాల వర్షవినాశనష్టాలను తొలగించుటకు ప్రయత్నించుట. (4) విద్యా విషయక కార్యక్రమాలద్వారా విద్యార్థులలో నైతిక పరివర్తనం తీసుకరావడం. (5) చారిత్రక మందిరాలను సంస్కరించి వాటిలో పునః దేవతా విగ్రహాలను స్థాపించి పవిత్ర ప్రదేశాలను, తీర్థయాత్రాస్థలాలను పునరుద్ధరించుట. (6) శారీరక శక్తిని, దాని ఫలితాలను బోధించి యువకుల్లో నూతనోత్సాహాన్ని కలగించడం. (7) నైతిక, ఆధ్యాత్మిక పుస్తకప్రచురణద్వారా ప్రజల హృదయాల్లో సుప్తావస్థయందున్న ఇంద్రియశక్తులను పునరుజ్జీవింపజేయుట.

ఈలాంటి కార్యక్రమాలతో పైసంఘం ఒకశాఖను హైద్రాబాదులో మే, 21 నాడు నెలకొల్ప బడుతుంది. అందు, ఉచితవైద్యశాల, పిల్లలకై ఉచిత పాఠశాలను దోమలగూడలో నెలకొల్ప బడుతుంది. విద్యార్థులకై ఒక గురుకులంగూడ స్థాపింపబడుతుంది.

సిర్‌పూర్ కాగజ్‌నగర్ కార్మికుల విడుదల

హైద్రాబాదు, మే 20

శ్రీయుతులు యస్-ఆర్-బాబు, హబీబ్ బేగ్, లాలారామ్, పెరుమాళ్, బానయ్యగారలు కాగజ్‌నగర్‌లో బిర్లా వ్యవహారాల సంబంధాన అరెస్టుఅయి మే 19వ తేదీన నిర్దోషులుగా విడుదల గావింపబడ్డారు.

శ్రీయుతులు సీతాపతి, సోమేశ్వర్‌రావుగార్లు ఇంకా ప్రిజెంటివ్ డిటెన్షన్ క్రింద అట్టాన్నమనరింది జైలులోనే ఉంచబడినారు.

డి. బి. ఆర్. కార్మికసంఘ కార్యవర్గ సభ్యుల ఎన్నిక

హైద్రాబాద్, మే 20

డి. బి. ఆర్. మిల్స్ కార్మికుల సంఘంలో కాలీగాఉన్న ఆరు కార్యవర్గ సభ్యుల సీట్ల కొరకు యెన్నిక యీ నెల 24వ తేదీన జరుగనున్నది. అందుకు కమ్యూనిస్టుపార్టివారిచే ఆరు నామినేషన్లు మరియు శ్రీ అంజయ్య గ్రూపునుండి ఆరు నామినేషనులు వచ్చినవి. నామినేషన్ల పరిశీలన మే 19 నాడు జరిగియుండెను. అప్పుడు డి. బి. ఆర్. మిల్లుసంఘం సభ్యుడు శ్రీ యెల్లయ్య పోటీ లేకుండా యెన్నుకోబడ్డాడు.

దక్షిణగంగ

[2వ పేజీ తరువాయి]

కోటిజన్మల పాపాలను పోగొడుతుందని, ఆ సమయంలో చేసే దానాది సత్కర్మలకు అత్యధికఫలం ప్రాప్తిస్తుందని పురాణాదులలో చెప్పబడి ఉంది.

త్రిపురాసురులను సంహరించిన తరువాత పరమశివుడు వారిఉపాస్యమయి ఉండిన లింగాన్ని అయిదు ఖండాలుగాఖండించి ధరణికోట (అమరారామం), గుణపూడి (సోమారామం), పాలకోట (క్షీరారామం), భీమవరం (భీమారామం) అనే ఆ రామాలలో అమర, సోమ, రామ, కుమారభీమ లింగాలను నిలిపి అయిదవఖండాన్ని దక్షారామంలో ప్రతిష్ఠించి తాను అచ్చట అధివసించాడు. భీమేశ్వర లింగాన్ని అర్ఘ్యపాద్యాదులతో పూజించడానికి సప్తఋషులు రాజమహేంద్రవరానికి వెళ్ళి అఖండ గోదావరిని సంప్రార్థించారు.

విచ్చేయు మమ్మ శ్రీ వృషభవాహన
శిరస్సామజకట మదాసారధార
పయనంబు గావమ్మ భద్రజటాటవీ
కుటజశాఖాశిఖా కోరకంబు!
రావమ్మ యాదిమఖహ్నదోఃపల్లవ
స్థితకమండలు పుణ్యతీర్థజలము!
లేవమ్మ విశ్వంభరావధూటీకంఠ
తారహారక్తికహారామకంబు!
తెరలతో వీచికలతోడ దరులతోడ
విమల దిండిర ఖండతుండములతోడ
మురువు తీవియు నామోదమును
జవంబు వడువు నెప్పంగ గంగమ్మ
నడువవమ్మ!

కశ్యపుడు, అత్రి, భరద్వాజుడు, విశ్వామిత్రుడు, గౌతముడు, వసిష్ఠుడు, జమదగ్ని అనే సప్తఋషులూ గోదావరిని సప్తశాఖలుగా తీసుకు వెళ్ళారు. కశ్యప గోదావరికి తుల్యభాగ అని పేరు. ఇది కాకినాడ సమీపంలోని చొల్లంగి దగ్గర సముద్రంలో కలుస్తున్నది. ఇచ్చట సోమేశ్వరుడు నెలకొని ఉన్నాడు. అత్రేయి కోరంగి సమీపంలో సముద్రంలో సంగమిస్తున్నది. ఇచ్చట కురంగేశ్వరుడు వెలసి ఉన్నాడు. శ్రీరాముడు సువర్ణకురంగాన్ని చంపినది ఇక్కడే నట. భరద్వాజి గౌతమీశాఖలో కలిసి యానాం మీదుగా సముద్రం చేరుతున్నది. ఈ సాగర సంగమానికి 'తీర్థాలమొండ' అని పేరు. ఇక్కడి దేవుడు భైరవేశ్వరుడు. విశ్వామిత్రగోదావరికి కౌశికి, కౌంతేయి అనే కూడా పేర్లు. ఇది బెండమూర్లంక దగ్గర సాగర సంగతమవుతున్నది. ఈ స్థానానికి విష్ణుసంవేద్యం అని పేరు. ఇక్కడ రామలింగేశ్వరస్వామి, లక్ష్మీశ్వరస్వామి ఉన్నారు. గౌతమి కోటిపల్లికి సమీపంలో సముద్రాన్ని చేరుతున్నది. కోటిపల్లిలో సోమేశ్వరుడు వేంచేసి ఉన్నాడు. వసిష్ఠ గోదావరి అంతర్వేది దగ్గర సముద్రగామి అవుతున్నది. ఇచ్చట నృసింహస్వామి ఆలయం ఉంది. జమదగ్ని గోదావరి కానవచ్చుట లేదు. సాగర సంగమ స్నానం విశేష పుణ్యదాయకం అని శాస్త్రోక్తి.

నీరు కడగోళ్ళంగూడి మున్నీటిం
గవయు
మొగులుబడి వాహనులకెట్లు
మొరయవచ్చు
వార్ధు లేదింటికి వలపు వనిత యైన
మంగళోత్సంగగౌతమీగంగయెదుర?
('సౌభాగ్య' నుండి)

ఆల్జీరస్, మే 19

ఒక సైనికాధికారిపై, ఆల్జీరస్ నగరవీధిలో ఒక విప్లవకారుడు తుపాకి కాల్చిన ఫలితంగా ఆ అధికారికి బుల్లెట్ మరొక స్త్రీకి గాయపడింది.

పోలీసులు వెంటనే విచారణ ప్రారంభించారు.

వివాహములకు

విసారమైన సరకు
యిప్పుడే వచ్చినవి.

* బెనారస్. * బెంగుళూర్.
* మైసూర్.

చీరెలు

నూతన డిజైనులు గలవి.
ఇంకా అన్ని రకముల
ఇతర చీరెలు.



కమీషన్ సభ్యులు సమస్యలసంకల్పించారు

ద్వితీయ ప్రణాళికపై శ్రీకృష్ణమాచారి అభిప్రాయ ప్రకటన

న్యూఢిల్లీ, మే 20

కేంద్రవాణిజ్య పరిశ్రమలశాఖల మంత్రి శ్రీ టి-టి కృష్ణమాచారి ఎగుమతుల సలహాసంఘంలో మాట్లాడుతూ ఆయా దేశాల వాణిజ్య ఒడంబడికల ఫలితంగా ఎంతవరకు ఎగుమతి వ్యాపారం అభివృద్ధి పొందినదో కచ్చితంగా చెప్పలేను కాని యీ ఒడంబడికల ఫలితంగా మన దిగుమతుల అవసరాలు మనంచేయ ఎగుమతులను అధిగమించిందని ఆయన అన్నారు. జపాన్ దేశం పోటీవల్ల వస్త్రపరిశ్రమలలో మన ఎగుమతులు చాలవరకు తగ్గిపోయినవి. వస్త్ర పరిశ్రమల ఎగుమతివర్గం ఆ విషయాలను సమగ్రంగా పరిశీలించడం ఎంతైనా అవసరమని శ్రీ కృష్ణమాచారి అన్నారు. జనము ఎగుమతిపరిస్థితి అనుకూలంగా నేఉంది.

ధర తగ్గుదల విషయంలో తప్ప ప్రభుత్వానికి జనము విషయంలో ఏ నలహో ఇచ్చిననూ సంతోషంగా ఆహ్వానిస్తుందని ఆయన ప్రకటించారు.

రెండవ పంచవర్ష ప్రణాళికపై మాట్లాడుతూ, కొందరు భావించినట్లు నేను ప్రణాళికను విమర్శించువాడను కాను కాని, కమీషన్‌లోగల సభ్యులందరూ తమకు నచ్చిన ధోరణిలో ఆలోచించడంవల్లనూ, ఆర్థిక పరిగణాంశీపరిరూపంలో జరుగు యీసమయంలో ప్రణాళిక రచన సాగడంవల్లనూ, కమీషన్ సభ్యులు ప్రణాళికను ప్రతి సంవత్సరం సమీక్షించడం భాగని అభిప్రాయ ప్రకటన జేయడం జరిగింది. ప్రణాళికలో మార్పు చేయబడిన కొన్ని అంశాలు 1954 సంవత్సరపు ఫలితాలపై ఆధారపడియున్నందువల్ల సభ్యులు కొన్ని అనంబద్ధ సలహాలుఇవ్వడం జరిగింది. ప్రణాళిక సమస్యలను పరిష్కరించుటకు బదులు సమస్యలను కలిగించి వాటిని భవిష్యత్తులో వదలింది. యీ సమస్యల పరిష్కారానికి దీర్ఘంగా సభ్యులందరు ఆలోచించవలసి ఉందని శ్రీ కృష్ణమాచారి ఉద్ఘాటించారు.

ఆదివారం (27-5-56) హైదరాబాద్‌లో
ఉండుటకు వీలులేని రోజని జ్ఞాపకముంచుకొనండి.

నేడు 2 ఆటలు
3-30, 6-30, 9-30 గం
కమలసర్కస్
ఎగ్జిబిషన్ గ్రౌండ్సు,
హైద్రాబాద్.
ద్వితీయ మహోత్తర ప్రదర్శనము.

రేట్లు:- రు. 4-8-0; రు. 3-6-0; రు. 2-4-0; రు. 1-2-0; రు. 0-9-0.
అడ్వాన్సుబుకింగ్:- ఉదయం 9-0 గం॥ నుండి 12-0 గం॥ వరకు.
ఆటల రోజులలోను మరియు ఉన్నతరగతులకు మాత్రమే.
స్త్రీలకు పర్దా ఏర్పాట్లు గలవు.
సర్కస్ గ్రౌండు పద్ద సైకిలు స్టాండు ఏర్పాటు చేయబడినది. 0-1-0 మాత్రమే.
గమనిక:- సికింద్రాబాద్ నందు గ్రౌండు దొరకని కారణమున సర్కస్ ప్రదర్శింపబడదు.
(Kamla) (ఫోన్ నెం. 4850.)



నేటి రాత్రి 4వ సంయుక్త వారం నేటి రాత్రి

AVM PRODUCTIONS

ఏ. వి. యమ్. భాయి భాయి వారి

తారాగణం: అశోక్‌కుమార్, కిషోర్‌కుమార్, నిమ్మి, నిరూపరాయ్, శ్యామ.

ప్రభాత్ హైద్రాబాదు. అజంతా సికింద్రాబాదు.

ఆటల సమయములు: 6-15, 9-30 గం॥

(Trupix.) 'కర్నాటక ఫిల్మ్స్ రిలీజ్'

ప్రకటన

ప్రతి వ్యక్తికి పనికివచ్చి అందుబాటులో ఉన్న భారతదేశపు ఘనతచెందిన క్రీడారంగ పరికరముల ప్రదర్శనము వచ్చి చూచుటకు మీకు ఆహ్వానము అందచేయుచున్నాము.

ఈ బెరాంయ్ లిమిటెడ్

భార్గవ భవనములు.

ఆబిడ్ రోడ్, హైద్రాబాద్ (ద)

భారతదేశములో క్రీడారంగ పరికరముల వ్యాపారము కనిపెట్టినవారు.

స్థాపితము: 1888.

6 వ సంయుక్త వారం

రాజశ్రీ పిక్చర్స్ వారి

"జయం మనదే"

(తెలుగు)

డా॥ యన్.టి. రామారావు, అంజలిదేవి, రేలంగి, జానకి, సి. యస్. ఆర్. గుమ్మటి, ఆర్. నాగేశ్వరరావు.

సాగర్ రాజేశ్వర్ చౌదరి

హైద్రాబాదు. సికింద్రాబాదు వరంగల్.

త్వరలో పిక్చర్ ప్యాలెస్ నిజామాబాదు.

రాజశ్రీ రిలీజ్.

(Cima)

4 సంయుక్త వారము.

పుష్ప పిక్చర్స్ సమర్పించు,

'ఇన్‌స్పెక్టర్'

వయోవృద్ధులకు మాత్రమే.

అశోకకుమార్, గీతాబాలి, ప్రాణ్, కె. యన్. సింగ్

దిల్‌షాద్ & లిబర్టి

హైద్రాబాద్. హైద్రాబాద్

నేడు 6-30, 9-30 గంటలకు.

Famous) (శ్యామ్‌సుందర్ పిక్చర్ విడుదల)

గురువారం (24-5-56) నుండి విడుదల

ప్రకాశ్ పిక్చర్స్ వారి

"పత్రాలి"

తా॥ వైజయంతిమాల- ప్రదీప్‌కుమార్- శశికల- జీవన్- దుర్గాఖోటె- ఓంప్రకాశ్.

దర్శకత్వం:- విజయ భట్.

సంగీతము:- శంకర్ జైకిషన్.

ఒకే పర్యాయము:

రాయల్ క్రిష్ణా

హయిద్రాబాద్.

ప్యారడైజ్ సికింద్రాబాద్.

నేటిరాత్రి: రాయల్ "నయాఆద్మి" — నేటిరాత్రి: ప్యారడైజ్ "భలేరాముడు"

Cima రాజశ్రీ పిక్చర్స్ లిమిటెడ్ రిలీజ్

పశ్చిమ పాకిస్తాన్ ముస్లింలీగ్

స్పీకర్ పదవికి అభ్యర్థినిర్ణయం

లాహోర్, మే 19

పశ్చిమ పాకిస్తాన్ శాసనసభా ముస్లిమ్‌లీగ్ పార్టీ నేడిచట సమావేశమై, స్పీకర్ పదవికి, మీర్ గులామ్ అలీఖాన్ తాల్పూర్ లీగ్ అభ్యర్థిగా ప్రతిపాదించాలని నిర్ణయించింది.

ఈ సమావేశములో 154 మంది పాల్గొన్నారని మియాన్ ముంతాజ్ దౌలతానా అన్నారు. వీరంతా లీగ్‌ను సమర్థిస్తామని సంతకాలుచేశారన్నారు.

మాజీ పంజాబ్ అసెంబ్లీ స్వతంత్రసభ్యులు, ముగ్గురు అవామీలీగ్ సభ్యులు, సింధ్‌కుచెందినఒకహిందూ సభ్యుడు, ముస్లింలీగ్ పార్టీని బలపరుస్తామన్నారని దౌలతానా అన్నారు.

మాజీ సరిహద్దు రాష్ట్ర ముఖ్యమంత్రి ఖాన్ అబ్దుల్ ఖయూమ్‌ఖాన్ ముస్లింలీగ్‌లో తిరిగి చేర్తానని ప్రకటించాడు.

కాశ్మీర్ శాలువ

సైజు. 96X56 రు. 2/8 పోస్టు ఖర్చులు అధికం స్టాకు కొద్దిగా నున్నది. ప్రతి పోట ఏజంట్లు కావలెను-

General Supply Co. 1 p.o. 1360. (G.H) DELHI-6

గోలకొండ పత్రిక

చందా వివరములు

(ఆదివారపునంచికతో సహా)

	రు.అ.పై
సంవత్సర చందా ...	25-0-0
అర్ధసంవత్సర చందా ...	13-0-0
మూడుమాసాల చందా ...	6-12-0
విడి పత్రిక ఆదివారము ...	0-1-6
ఇతర దినములు 1 అణా	

ప్రకటన రేట్లు

క్యాబినెట్ ప్రకటనలు:- కా॥అంగుళం ఒక్కంటికి...రు.4/-

కాంట్రాక్టు ప్రకటనలు.-

101 అం॥ పైబడిన ... 2-0-0

కాంట్రాక్టు స్థలముఒక సంవత్సరంలోగా వినియోగించుకొనవచ్చును. లీగల్, కంపెనీ ప్రాస్పెక్టస్ రైల్వే మునిసిపల్ మరియు ప్రభుత్వ ప్రకటనలకు కాలం అంగుళం ఒక్కంటికి రు. 6/- చొ॥ ధార్జి చేయబడును. మొదటి పేజీకి 25% అదనము- మొదటి పేజీకనీసము స్థలము 2అం॥ X 2 కాలములు.

ఇయర్ పేనెల్స్ (సైజు 2X2అం)

ప్రకటన ఒకటికి

క్యాబినెట్ రు. 8/-

కాంట్రాక్టు

10॥ కనీసము 25 ప్రకటనలు రు. 6/-

మేనేజరు

గోలకొండ పత్రిక

హైద్రాబాద్-(దక్కన్)

'ఆధునిక హైందవ మత నిర్మాత'

గౌతమ బుద్ధునికి

డా॥ రాధాకృష్ణ జోహార్లు

"నూతన ఆధ్యాత్మిక జీవన ప్రదాత"

న్యూఢిల్లీ, మే 19

"బుద్ధుడు మనకు ప్రజ్ఞను అలవర్చుకొని, కరుణను అనుష్ఠించుటను నేర్పాడు" అని ఉపరాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణ ఈ రాత్రి, ఆల్ ఇండియా రేడియో ఢిల్లీ కేంద్రంనుంచి "బుద్ధుని జీవితము, ప్రబోధములు" గూర్చి ప్రసంగిస్తూ అన్నారు.

మనం అనుసరిస్తున్న మతాలు, మనంపెట్టుకొనే పేర్లు, మనం చేసే నినాదాలు కాక మనంచేసే త్యాగాన్వితకృషి, ప్రదర్శించే సోదరభావాలే మన గుణశీలాన్నీ, విలువను చూపగలవని డాక్టర్ రాధాకృష్ణ అన్నారు.

"ఇతరదేశాలలో బుద్ధుని ప్రబోధాలు అయా దేశాలనంప్రదాయాలననుసరించి భిన్నభిన్న రూపాలు ధరించినవ్వటికీ, ఆయన జన్మస్థలమైన భారతదేశములో అవిమన సంస్కృతిలో ప్రవేశించి నలిసంచెందినవి" అని ఆయనఅన్నారు.

"బ్రాహ్మణులను, శ్రమణములను బుద్ధుడు ఒకేదృష్టిలో చూశాడు. రెండూ సమ్మిశ్రితమైనవి. ఒక విధంగా చూస్తే, బుద్ధుడు ఆధునిక హిందూమత నిర్మాత"

ఆధ్యాత్మిక స్వేచ్ఛను పునరుద్ధరించాలని చెబుతూ ఉపరాష్ట్రపతి ఇలా అన్నారు: "విశ్వంపట్ల ఆధ్యాత్మిక దృష్టి సహింపడమే నేడుఅత్యంతముగా అవసరం. మనదేశం ఎన్ని పొరపాట్లు చేసినప్పటికినీ, ఈ విషయాన్నే అడినుంచి చాటుతూవచ్చినది. ఈ ఆధ్యాత్మిక భావం మళ్ళీ సారి మానవ జీవన ప్రవంచంలో ప్రవేశించి బంధితమైవున్న అన్ని కవాటాలను తెరవవలసి వుంటుంది. కోల్పోయిన ఆధ్యాత్మిక స్వేచ్ఛను మనం మళ్ళీ పొందవలసివుంటుంది."

"శాశ్వత సూత్ర మతాన్ని ప్రతిపాదిస్తున్నానని బుద్ధుడుతలంచలేదు. హిందువుగానే జన్మించి, వృద్ధిచెంది, హిందువుగానే ఆయన నిర్యాణం పొందాడు. ప్రాచీన ఆర్యనభ్యతపు ఆదర్శాలనే ఆయన సరిక్రొత్త విధంగా నిర్వచించారు.

"అతులమైన అభయ, మోక్ష, నిర్వాణస్థితి కొరకే ఆధ్యాత్మికభారతం నిరంతరం అన్వేషణ కొనసాగిస్తున్నది. సామాన్య ప్రాపంచిక వస్తువులను దాయంనుంచి తనను తనున్నతి పరుచుకోవాలనే భౌతిక ప్రపంచాన్ని భేదించాలని అంతశ్చారబంధురం కూపంలో చిక్కుకొనివున్న తన ఆత్మను విముక్త పరచాలని మానవుడు బాంధించటం సహజం. జ్ఞానం లేక బోధద్వారా ఒక క్రొత్త ఆధ్యాత్మిక జీవనాన్ని బుద్ధుడు ఉపదేశించాడు.

డాక్టర్ రాధాకృష్ణ ఇంకా ఈ విధంగా అన్నారు: తనకు అనుకూలంగా లభించిన హైందవమతాన్ని అక్కడకూడా నరికిడ్డదానికే బుద్ధుడు యత్నించాడు. సాఫల్యతకై ఆయన కృషిచేశాడు కాని వినాశనం కోసంకాదు. భారతీయులమైన మనకు మన మత సంప్రదాయాలకు ప్రతినిధులైనవారిలో బుద్ధుడు ఒకడు. భారతీయ భావ పరంపరపై ఆయనవేసి ముద్రలు శాశ్వతమైనవి. ఇతర దేశాలలో ఆయాదేశాల సంప్రదాయాల ననుసరించి బుద్ధుని బోధనలు వేర్వేరు రూపాలు ధరించి గమ్మటికీ, మనదేశంలో సమైక్యత చెందినవి. బ్రాహ్మణులను, శ్రమణములను బుద్ధుడు ఒకే దృష్టితో చూశాడు. ఈ రెంటి సంప్రదాయాలు సమ్మిశ్రమమైనవి. ఒక విధముగా బుద్ధుడు ఆధునిక హైందవమత నిర్మాత." ఎంతోకాలం అంతశ్చారంలో దారి తెన్ను తెలియక తడుముకున్న తరువాత ఎవరో ఒక మహాపురుషుని ద్వారా తనఉన్నికగల ఉద్దేశంగురించి మానవత్వానికి జ్ఞానోదయమవుతుంది. కాని తరువాత మళ్ళీ చర్చలలో వాగ్వివాదాలలోపడి అసలు ఉద్దేశాన్ని విస్మరిస్తుంది. ఒక క్రొత్తరకమైన మానవుడు, దురభిప్రాయాలు లేకుండా, తన భవితవ్యాన్ని ఆత్మజ్ఞానంతో రూపురేఖలు దిద్దుకొన నిశ్చయించుకున్న మానవుడు తయారు కావాలని బుద్ధుడు ఆశించాడు. ఆయన మానవత్వానికి జాతివరిధులు లేవు. విశ్వ ప్రపంచ వ్యవహారాల అయోమయస్థితి మానవుని ఆత్మగతమైన అయోమయ స్థితినే ప్రతిబింబిస్తుంది."

నేటిఇతిహాసం సార్వజనీనమైనది. కేవలం యీరాపుగూర్చి లేక ఆసియా గూర్చికాదు దాని ప్రసక్తి. అన్ని దేశాలు, అన్ని కాలాలు దానికథా వస్తువులే. రాజకీయ విభజనలు ఎటావున్నా ప్రపంచమంతాఒకటే అందరి భవితవ్యాలు పరస్పరాధీనాలే. విశ్వమునలో ఆధ్యాత్మిక జ్ఞానంలోపించింది. వ్యక్తిగతంగా నేకాకనమిష్టిగా కూడా అహంకారం హెచ్చింది. ఇందువల్ల విశ్వసమాజాదర్శ సాధనకు అంతరాయం కలుగుతున్నది."

"మనం శాంతిని కాంక్షిస్తే, ఆత్మగతమైన శాంతిని సామరస్యాన్ని పొందాలి. శాంతికి ఇవి మూలములవంటివి. మనం సర్వస్వాన్ని గోల్పోయినా, ఆత్మను పదిలపరచుకోవాలి."

"స్వేచ్ఛాజీవి ప్రేమకు పరిధులు వుండవు. మానవులందరిలో దైవాంశాన్నే చూస్తుంది. మానవలోకం కోసం ఆత్మత్యాగానికి సర్వదా సంసిద్ధంగావుంటుంది. దుష్క్రియలు వినాదానికి దేనివట్లనుభయముండదు. కాలం, మృత్యువు దాన్ని అంటవు. శాశ్వత జీవనంలోనే అనంతమైన శక్తిని పొందుతుంది."

అలీరియా సమస్య

భద్రతాసమితికి సూచించాలని అరబ్‌లీగ్ నిర్ణయం

బీరట్, మే 19

అరబ్‌లీగ్ రాజకీయ సంఘం డమాస్కస్‌లో సమావేశమై, అల్జీరియా సమస్యను, భద్రతాసమితిలో ప్రతిపాదించాలని ఐక్యరాజ్యసమితిలోని అరబ్ సభ్యులను కోరాలని నిర్ణయించింది.

అల్జీరియా సమస్యను చర్చించేటందుకై ఐక్యరాజ్యసమితిసర్వసభ్య సమావేశం ప్రత్యేకంగా జరిగేటట్టు చూడమని అల్జీరియా విముక్తసంఘం వారు అరబ్ రాజ్యాలను అభ్యర్థించారని తెలుస్తున్నది.

తొమ్మిది అరబ్ రాజ్యాల మంత్రులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

శ్రీ జె. వి. నర్సింగరావు

హైదరాబాద్, మే 20

హైదరాబాదు ప్రదేశ కాంగ్రెస్ సమితిఅధ్యక్షుడు శ్రీ జె వి. నర్సింగరావు, ప్రధాన కార్యదర్శి శ్రీ వీరేంద్ర పాటిల్, పర్భనీ జిల్లాలో పర్యటించి నేడు నగరానికి తిరిగి వచ్చారు.

కమ్యూనిస్టు పార్టీ

పాలఘాట్ మహానభ

"మాంచెస్టర్ గార్డియన్" వ్యాఖ్య

లండన్, మే 19

పాలఘాట్ మహానభలో భారత కమ్యూనిస్టుపార్టీ చేసిన తీర్మానం, ప్రజారంగాల నిర్మాణానికై భారత కమ్యూనిస్టులు చేస్తున్న ప్రయత్నాన్ని సూచిస్తున్నదని "మాంచెస్టర్ గార్డియన్" నేడు వ్రాసింది.

"కనీసమైన సంస్కరణాత్మక కార్యక్రమాన్ని కొనసాగించేప్రభుత్వానికైనా నమ్మతించటం వ్యావహారికంగా కమ్యూనిస్టుపార్టీ చేయదగు పని అని తీర్మానంలో పేర్కొనబడింది. ఈకనీసమైనకార్యక్రమాన్ని ఏపార్టీ అంగీకరించినా తన ప్రభుత్వంలో పాల్గొనవచ్చును. ఈ ప్రజారంగాలన్న భావాన్ని 1949 నాటి చైనానుంచి అనుకరించారన్నది విదితమే" అని గార్డియన్ వ్రాసింది.

"ఈ పరిజారంగం గురించి మున్ముందు మనం ఇంకాంటాము. నేడు ఆసియాలో పెక్కుకమ్యూనిస్టు పార్టీలు ఆశించి కలిగింది ఇదిఒకటే. శాంతి ఉన్నంత వరకు నెహ్రూ నజీవంగా ఉన్నంతవరకు, భారతదేశములో కమ్యూనిస్టులు ఓటుద్వారా కానీ విప్లవం ద్వారా కానీ బహుశా ఒక తిరువాన్కూర్-కొచ్చిన్ రాష్ట్రంలో తప్ప అధికారం సాధించలేదు."

భారత నారపరిశ్రమ

క్లిష్ట పరిస్థితి

కలకత్తా, మే 19

విదేశ మార్కెటులలో అమ్మకాలు తగ్గినందున భారత నార పరిశ్రమ మళ్ళీ క్లిష్ట పరిస్థితిని యెదుర్కొంటున్నది.

భారత నార పరిశ్రమకు విదేశ అమ్మకాలే ప్రధానాధారం. గత మాసంలో కూడా విదేశాలలో డిమాండు హెచ్చలేదని నార పారిశ్రామికులు అంటున్నారు. ఈ క్లిష్ట పరిస్థితివలన నార మిల్లులు యెక్కువగా నష్టపడుతున్నవి. ముడి నార ధరలోను, తయారు నార ధర లోను తేడాలేకుండా పోయింది.

అణ్వస్త్రాల పరీక్షలపై ఆంక్ష

నెదర్‌లాండ్సు ప్రభుత్వానికి పౌరప్రముఖుల విజ్ఞప్తి

అమ్‌స్టర్‌డామ్, మే 19

అణ్వస్త్రాల పరీక్షలను నిషేధించేటందుకు, ప్రపంచ రాజ్యాలమధ్య అంగీకారం సాధించేటందుకై ఒక అంతర్జాతీయ మహాసభను చేయమని, ఐక్యరాజ్య సమితికి ప్రతిపాదించమని నెదర్‌లాండ్సు పౌరప్రముఖులు నేడు నెదర్‌లాండ్సు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఈప్రముఖులలో ప్రఖ్యాతవిద్యావేత్తలు, రాజకీయ, మత సంస్థల నాయకులు ఉన్నారు.

ఆ. రా. ప్రాథమికోపాధ్యాయుల ఆరవ మహాసభ ప్రారంభం

వేతనాల హెచ్చింపుకై అభ్యర్థన

గుంటూరు, మే 20

ఆంధ్ర రాష్ట్ర ప్రాథమికోపాధ్యాయుల ఆరవ మహాసభ ప్రారంభమైంది. చీరాలకాలేజీ ప్రిన్సిపాల్ శ్రీ టి. రామారావు మాట్లాడుతూ ప్రాథమిక విద్యాలయాలలో విద్యార్థి నక్రమంగా విద్యనభ్యసించనంతవరకూ పైతరగతులలో అతని విద్యాభ్యాసంనకుమంగానరపేరుట కల్లయని అన్నారు. ప్రభుత్వంవిద్యా విషయకంగా ఏదైనా మార్పుతేవాలని సంకల్పిస్తే అట్టిమార్పు ప్రాథమిక దశనుండే ప్రారంభింపబడాలని నలుబది సంవత్సరాల క్రితం నియమింపబడిన స్కాడ్లర్స్ కమిటీ అభిప్రాయపడిందన్నారు. ప్రాథమికోపాధ్యాయులకిచ్చువేతనాలలో అభివృద్ధి చెందనంతవరకుఎట్టిమార్పు ఆచరణ యోగ్యం కాదని శ్రీరామారావుఅభిప్రాయపడినారు. మనదేశం స్వాతంత్ర్యం పొందినప్పటినుండి మనవిద్యా ప్రమాణాలలో మార్పు రావాలనీ, విద్యావిధానాలు మారాలనీ, పలువురు నాయకులు వేదికలెక్కి ప్రసంగిస్తుండడం జరుగుతుంది. గాని ఆచరణ రీత్యా ఇంతవరకు ఎట్టి చర్య తీసికొన బడలేదని శ్రీ రామారావు ఉద్ఘాటించారు. ఆంధ్ర రాష్ట్ర ఉపాధ్యాయుల అధ్యక్షుడు శ్రీ లక్ష్మణ్యయ్య మాట్లాడుతూ, మూడు దినములలో జరిగే మహాసభలో ఉపాధ్యాయులంతా ఏకమై తమ కష్ట నిష్టురాలను తెలియపరచుకొని మెమొరాండంద్వారా అధికారులకు తెలియపరచాలని ప్రకటించారు.

"కాంతి బుక్స్" స్థాపకం

విజ్ఞాన వినోదదాయక పుస్తకాల ప్రచురణ

హైద్రాబాద్, మే 20

హైద్రాబాద్‌లో 'కాంతిబుక్స్' అనుపేరుతో ఒక కొత్తకంపెనీ నెలకొల్పబడింది. యీ కంపెనీ ద్వారా కనీసం నెలకొక పుస్తకమైనా ప్రచురింపడం జరుగుతుంది. కంపెనీ ప్రచురించు పుస్తకాలు విజ్ఞాన, వినోదదాయకమై ఉంటాయని ఆశింపబడింది. ఇదియేగాక ప్రచురింపబడు పుస్తకాలధరలు చాల స్వల్పంగా ఉంటుంది.

బొమ్మలు, ఆకర్షణీయమైన రంగులతో వీరి పుస్తకాలు ప్రచురింపబడతాయని కంపెనీవారు ఉద్దేశిస్తున్నారు.

లఘుపరిశ్రమల అభివృద్ధి

అవసరమని శ్రీ కృష్ణమీనన్

శ్రీనగర్, మే 20

నిన్న యిచట ఒక కార్మికసమావేశంలో కేంద్రమంత్రి శ్రీ వి. కృష్ణమీనన్ మాట్లాడుతూ, చిన్నతరహా పరిశ్రమలఅభివృద్ధికి యింకా యెక్కువ ప్రాముఖ్యము యివ్వడం అవసరమున్నారు. ప్రజలలో చాలమంది లఘు పరిశ్రమలపైననే తమ జీవనోపాధికై ఆధారపడ్డారు, కాబట్టి వాటి అభివృద్ధివట్ల ఇహోధిక శ్రద్ధ వహించడం అవసరమని శ్రీ మీనన్ అన్నారు.

కళలు, చేతివనుల ద్వారా నే ప్రపంచానికి కాశ్మీర్ గురించి తెలిసింది. కాశ్మీర్ చేతివనివారు తయారుచేసిన వస్తువులకు ప్రపంచంలో గిరాకీ చాలాకలదు. అయినా వాటిని అభివృద్ధి పరచవలసిన అవసరం ఇంకా చాలా వుందని శ్రీ మీనన్ అన్నారు.

పల్లెల జీవన ప్రమాణాన్ని హెచ్చించడం మన కర్తవ్యం. ఆర్థికంగా పల్లెలు విముక్తి చెందనిదే రాజకీయ స్వాతంత్ర్యానికి అర్థం లేదు. కాగా ప్రజల ఆర్థిక దాస్యవిముక్తికై కృషిచేయవలసి వుంటుందని ఆయనఅన్నారు.

కాశ్మీర్ ప్రధానమంత్రి బక్షీ గులామ్ మొహమ్మద్ కార్మిక ప్రయోజనాల పరిరక్షణకు శ్రద్ధవహించడం ప్రశంసనీయమని శ్రీ మీనన్ అన్నారు. కార్మికుల ఆకర్షిదైన్యాన్నే కాక, వారిలో అజ్ఞానాన్ని, నిరక్షరాస్యతను కూడా నిర్మూలించాలన్నారు.

భారత ప్రభుత్వ కార్మిక విధానాన్నికూడా శ్రీమీనన్ వివరించారు.

ఇంతకు పూర్వం శ్రీ మీనన్ కు స్వాగతం ఇస్తూ పలు అసంతృప్తి చెందివుంటే ఈదేశం అభివృద్ధిచెందజాలదని ప్రధాని బక్షీగులామ్ మొహమ్మద్ అన్నారు.

లేఖిపాళి

నగర ముస్లింలకు సీట్ల కేటాయింపు

ఆర్యా!

జరుగబోవు హైద్రాబాదు కార్పొరేషను ఎన్నికలందు 100 కి 40 సీట్లవరకు ముస్లిముల నభ్యర్థులుగా కాంగ్రెసు నిర్ణయించనున్నదని దానికి శ్రీ జె. వి. నరసింహరావుగారు సమ్మతించినారని విని చకితుడనైనాను. ఒకవైపు కులమత వర్గ విభేదాలు అభ్యుదయ నిరోధకములనియు, వాటిని కూకటివేళ్ళతో పెరికివేయ వలెనని దీర్ఘ ఉపన్యాసాలనిస్తూ, కుల మత వర్గాల ననుసరించి ఎన్నికలలో అభ్యర్థుల నిర్ణయించుట హాస్యాస్పదము. స్వాతంత్ర్యవాద పద్ధతిగల సమాజాన్ని కాంగ్రెసు దేశములో నిర్మించ బోయేదున్నదనియు, తదాశయ సిద్ధికి ప్రజలందరు వర్గ భేదాలను విస్మరించి ప్రభుత్వమునకు చేయూత, సహకారముల నివ్వవలెననుచున్నారు. మరొకవైపు- ఎరజాపించి ఓట్లనుమిత్తము అల్పసంఖ్యాకుల వేటాడుట, ఎన్నికలందు తమ పార్టీ గెలుపే పరమాశయముగా నెంచుట, తమ ఆశయములకు ద్రోహమొనర్చుటే కాక భేదములను మరీ తీవ్రతర మొనరించుచున్నారు. ఇది గర్హింప దగినది. సహింపరానిది. ఇదేవిధముగా శ్రీ నరసింగరావుగారు హైద్రాబాదు పి.సి.సి. అధ్యక్షులుగా ఎన్నికవగనే తమ కార్యవర్గమందు ముస్లిముజోకనిని తీసికొనెదమని ప్రకటించినారు. ఎన్నికలలో అభ్యర్థుల నిర్ణయించుటయందు వారివారి శక్తి సామర్థ్యములు దక్షత, విద్యార్హత, ప్రజాసేవ తత్పరత, స్వార్థత్యాగము మొదలాది గుణములజాది నిర్ణయింపవలయును కాని ఒక నియోజకవర్గము నందు, లేక వార్డునందు ముస్లిములు లేక మరొకవర్గమువారు అధికులు గాగల రని వారిని అయా స్థానములందు అభ్యర్థులుగా నిర్ణయించుట కుల, మత, వర్గ ప్రాబల్యములకు లొంగిపోవుటయే యనుట నగ్నసత్యము. ఇదేవిధముగా ఆంధ్ర మంత్రివర్గమునందు పెద్దకులాల వారందరికి స్థానములు కల్పించుట జరిగినది. ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు నాయకుడు, మాజీ మంత్రి, నిమ్నవర్గాల నాయకుడన్నుడు ఆంధ్ర మంత్రివర్గము నందు ముస్లిములకు, క్రైస్తవులకు స్థానము లేదని విమర్శించినారు.

ఆంగ్లేయులు తమ ప్రభుత్వమును స్థిరముగా వుంచుకొనేందుకు 'విభజించు, పాలించు, సూత్రము ననుసరించి హిందు, ముస్లిముల భేదముల నాధిక్యపరచి పదినంవత్సరముల కిత్రమువరకు పాలించి దేశమును రెండుముక్కలుగా జేసి వెళ్ళినారు. బిడ్డపోయిన పురుషుకంపు బోదను సామెతవలె ఆంగ్లేయులు దేశమునుండి వైదొలగినను వారుమనలనగగద్రొక్కుటకు ఉపయోగించిన కుతంత్రములను, ఎత్తుగడలను, విడనాడకుండుట విస్మయ మొనరించుచున్నది.

ముస్లిములకు గాని మరెవరికి గాని కొన్నిస్థానముల కేటాయింపబడునని వ్రాయటించుట చాలదుండికి కష్టతరముగా నున్నది. కాన సేవా నిరతి, దక్షత, విద్య, త్యాగభావములే అభ్యర్థియోగ్యతలుగా నిర్ణయించగలరని ఆశించుచున్నాను.

ఇట్లు

గుండవరం సత్యనారాయ

భువనగిరి | 17-5-56

ప్రజల సంక్షేమానికీ, ముఖ్యంగా శ్రామికవర్గాల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధవహిస్తున్నదని ఆయన అన్నారు.

ప్రజల జీవన ప్రమాణాన్ని హెచ్చించేటందుకై ప్రభుత్వ పథకాల ఆచరణలో సంపూర్ణంగానహకరించమని ఆయన కార్మికులకు విజ్ఞప్తిచేశారు.

సెంట్రల్ రైల్వే

రైళ్ళ వేళల పునః పరిశీలన

సెంట్రల్ రైల్వేపై 1957 అక్టోబరు 1 నుండి అమల్లోకి వచ్చే రైళ్ళ వేళలను గురించి ఎవరైనా ఎట్టి సూచనలుగాని చేయదలిస్తే ఆ సూచనలను చీఫ్ అపరేటింగ్ సూపరింటెండెంట్, సెంట్రల్ రైల్వే, బొంబాయి వి. టి. చిరునామాకు ఆ డివిజన్‌కు చెందిన డివిజనల్ ట్రాన్స్‌పోర్టేషన్ సూపరింటెండెంటుకు మే 28 లోగా చేరునట్లు పంపవలెను. వ్రాసే ఉత్తరాలు, కవర్లమీద ప్రత్యేకంగా "ప్రైవేటిల్ నవెస్టా" అని వ్రాయవలెను.

Edited printed Published by N. Narotham Redd M.A at the Golkonda Publications Ltd Hyderab